

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

చిత్తూరు తిరుపతి

శనివారం 6 డిసెంబర్ 2025

పేజీలు 11


## ఉమ్మడి తిరుపతి జిల్లాలో ట్యాక్స్ కట్టని బంగారం భారీగా దిగుమతి

# ఆకాశమే హద్దుగా... బంగారం మాఫియా

- తూకాల్లో తేడా... మోసపోతున్న కొనుగోలుదారులు
- మామూళ్ల మత్తులో ఇన్కమ్ టాక్స్ అధికారులు
- కోట్ల రూపాయల్లో ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి
- లాభార్జన ధ్యేయంగా బంగారు దుకాణాలు
- కల్తీశాతం పెంచి భారీగా మోసాలకు తెర
- రోజురోజుకీ పెరిగిపోతున్న బంగారం ధర
- చోద్యం చూస్తున్న సంబంధిత అధికారులు





**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** బంగారం భారతీయ సంస్కృతిలో ఒక భాగం చాలా మందికి బంగారం అలంకరణతో పాటు అవసరానికి ఆదుకునే ఆయుధం. దీని కోసం పెట్టుబడులు భారీగానే వెచ్చిస్తారు. రోజురోజుకీ దేశంలో బంగారం రేటు పెరిగి పోతుండడంతో ఎంతోమంది వ్యాపారస్తులు, మధ్యతరగతి ప్రజలు బంగారంపై పెట్టుబడి పెడితే భవిష్యత్తులో లాభసాటి కనబడుతుందని ఆశతో ఉంటారు అందుకే బంగారం వైపు మొగ్గు చూపుతారు. కొంతమంది బంగారు దుకాణ యజమానులకు కాసులు వర్షం కురిపిస్తుంది. బులియన్ మాఫియాకు ఆకాశమే హద్దుగా మారి ప్రతిరోజు కోట్ల రూపాయల ఆదాయం ప్రభుత్వానికి చేరకుండా దుకాణ యజమానులకు జేబులు నింపుతుంది. ఈబులియన్ మాఫియా ఉమ్మడి తిరుపతి జిల్లాలో మిగతా 2లో



## ఇది మన ప్రభుత్వం.. మంచి పథకాలు, అభివృద్ధి ముఖ్యమంత్రి ప్రధాన లక్ష్యం

ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ లబ్ధిదారులకు గృహ మంజూరు పత్రాల పంపిణీ

8లో

## ముగిసిన జాతీయ వర్క్ షాపు



2లో


## తిరుమలలో బయోగ్యాస్ ప్లాంట్ నిర్మాణ పనులు, ఘన వ్యర్థాల నిర్వహణపై అదనపు ఈఓ సమీక్ష

8లో

## వైకుంఠ ద్వార దర్శనాల్లో
# సామాన్య భక్తులకు పెద్దపీట

**182 గంటల దర్శన సమయంలో 164 గంటలు సామాన్య భక్తులకే కేటాయింపు**

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమలలోని అన్నమయ్య భవన్ లో శుక్రవారం ఉదయం టీటీడీ ఈఓ అనిల్ కుమార్ సింఘాల్ డయల్‌యువర్ ఈఓ కార్యక్రమం నిర్వహించారు. వైకుంఠ ద్వారా దర్శనాలకు టీటీడీ చేపట్టిన ఏర్పాట్లపై ఈఓ వివరించారు.



**డయల్ యువర్ ఈఓముఖ్యాంశాలు...** నవంబర్ 17 నుండి 25వ తేదీ వరకు తిరుచానూరు పద్మావతి అమ్మ వారి బ్రహ్మోత్సవాలు విజయవంతం. వైకుంఠ ద్వార దర్శనాల్లో సామాన్య భక్తుల కు పెద్దపీట. డిసెంబర్ 30 నుండి జనవరి 8 వరకు 10రోజులు వైకుంఠ ద్వార దర్శనాలు. పది రోజుల వైకుంఠ ద్వార దర్శనాలకు అందుబాటులో ఉన్న 182 గంటల దర్శన సమయంలో 164.15 గంటల సమయాన్ని సామాన్య భక్తులకే కేటాయింపు. ఈ పది రోజులకు గానూ 7.70 లక్షల మంది భక్తులకు దర్శన ఏర్పాట్లు. డిసెంబర్ 30, 31, జనవరి 1వ తేదీల కు ఎలక్ట్రానిక్ డిప్ ద్వారా సర్వదర్శనం టోకెన్లు జారీ. నవంబర్ 27 నుండి డిసెంబర్ 1వ తేది వరకు దాదాపు 25 లక్షల మంది భక్తులు ఎలక్ట్రానిక్ డిప్ కోసం పేర్లు నమోదు. డిసెంబర్ 02వ తేదీ ఎలక్ట్రానిక్ డిప్ ద్వారా 1.70 లక్షల మంది భక్తులకు మిగతా 8లో

# చంద్రన్న పాలనలో ఉన్నత విద్యకు ప్రాధాన్యం

**పాఠశాలల బలోపేతం కూటమి ప్రభుత్వ లక్ష్యం ఎమ్మెల్యే ఆరణి**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు సారథ్యంలో విద్యార్థుల ఉన్నత విద్యకు అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నారని ఎమ్మెల్యే ఆరణి శ్రీని వాసులు పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం నిర్వహి స్తున్న మెగా పేరెంట్ టీచర్స్ సమావేశాలలో భాగంగా పండిట్ జవహర్ లాల్ నెహ్రూ మున్సిపల్ కార్పొరేషన్ హై స్కూల్ శుక్రవారం మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ 3.0నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, ఏపీజి బిసి చైర్మన్ సుగుణమ్మ, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభి, డిప్యూటీ మేయర్ అర్సీ మునికృష్ణ ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యావ్యవస్థ మెరుగుపరి చేందుకు పలుసంస్కరణలను ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. డ్రాప్‌అవుట్‌లు లేకుండా చూసేందుకు తల్లికివందనం పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. టీచర్ల బదలీలను పారదర్శకంగా చేసిన ఘనత సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, విద్యాశాఖమంత్రి నారా లోకేష్ లకే దక్కుతుందన్నారు. మెగాపేరెంట్ టీచర్ మీటింగ్‌తో తల్లి దండ్రులు ఉపాధ్యాయులు మధ్య సమన్వయం పెరుగుతుందన్నారు. మార్చిలో జరిగే పరీక్షలకోసం విద్యార్థులను మరింత మెరుగ్గా రాణించేందుకు టీచర్లు, తల్లిదండ్రులు మరింత బాధ్యతతో వ్యవహరించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మన్యం శ్రీనివాసులు, పుష్పావతి, మునిశేఖర్ రాయల్, ఊట్ల సురేంద్ర నాయుడు,ఆముదాల తులసిరామ్, సుబ్రహ్మణ్యం, కేవి.రమణ, విశ్వనాథం ముఖ్యనాయకులు పాల్గొన్నారు.



# ఆకాశమే హద్దుగా బంగారం మాఫియా

(మొదటిపేజీ తరువాయి)

పెరిగిపోతుండడంతో రకరకాల మోసాలతో ట్యాక్స్ కట్టని బంగారు నగలను అదేవిధంగా నకిలీ బంగారాన్ని కూడా అమ్మకాలు చేస్తూ ఇష్టారాజ్యంగా దోపిడీ చేస్తున్నారు.ఇదే అదనుగా కొంతమంది. బంగారు దుకాణ యజమానులకు కాసుల వర్షం కురిపిస్తుంది దేశంలో బంగారు కొనుగోలు ఎక్కువ అవుతుండడంతో ప్రభుత్వం కొనుగోళ్లపై జీఎస్టీని విధించింది కొనుగోలు దారులకు అమ్మకాలు చేసే వారికి వివిధ రకాల పన్నులు వేసింది. అయితే బులియన్ మాఫియాకు ఆకాశమే హద్దుగా మారి ప్రతిరోజు కోట్ల రూపాయల ఆదాయం ప్రభుత్వానికి చేరకుండా దుకాణ యజమానులకు జేబులు నింపుతుంది. ఈ బులియన్ మాఫియా తిరుపతి ఉమ్మడి జిల్లాలో పెరిగిపోతుండడంతో రకరకాల మోసాలతో టాక్స్ కట్టని బంగారు నగలను అదే విధంగా నకిలీ బంగారాన్ని కూడా అమ్మకాలు చేస్తూ ఇష్టారాజ్యంగా దోపిడీ చేస్తున్నారు. ప్రధానంగా పెళ్లిళ్ల ముహూర్తాలకు ప్రత్యేక పండగలకు ఎక్కువ జరుగు తున్న సమయాల్లో టార్గెట్ పెట్టుకొని మరీ మోసాలకు తెర తీస్తున్నారు బంగారం పేరుతో జరుగుతున్న మోసంపై తిరుపతి ఉమ్మడి జిల్లాలో ప్రతినిత్యం ఇతర రాష్ట్రాల నుండి భారీగా ట్రైన్లలోను బస్సుల్లోనూ రకరకాల మార్గాల ద్వారా ముడి బంగారం భారీగా దిగుబడి అవుతుంది. ఎక్కువగా తమిళనాడు రాష్ట్రం కేంద్రంగా టాక్స్ లేని బంగారాన్ని ఈ జిల్లాలకు దిగుమతి చేస్తున్నారు. తిరుపతి ఉమ్మడి జిల్లాలో గ్రామాల్లో సైతం బంగారు దుకాణాలు పుట్టగొడుగుల్లా పెరిగిపోయినాయి. అనుమతులు ఉన్న బంగారు షాపులు కొన్ని అయితే అనుమతి లేకుండానే బంగారు దుకాణాలు నడుపుతూ ప్రభుత్వ నియమాలను పట్టించుకోకుండా తమ ఇష్టారాజ్యంగా వ్యాపారాలు కొనసాగిస్తు న్నారు. భారీ భవంతులు అద్దాలమేడల్లో బంగారాన్ని చూపుతూ కొనుగోలుదా రులను ఆకర్షిస్తూ భారీ మోసాలకు తెరతీస్తు న్నారు. ప్రభుత్వ నియమనిబంధనలను ప్రకారం బంగారం అమ్మాలన్న కొనాలన్నా ఆఖరికి నిలువ ఉంచు కున్న కాలాన్ని సైతం లెక్క కట్టి మూలధనానికి టాక్స్ రూపంలో ప్రభుత్వానికి చెల్లించాలి. అయితే ఇదేమీ లేకుండా ఇష్టరాజ్యంగా జిల్లాలో వ్యాపారం కొనసాగిస్తు న్నారు. ప్రతిరోజు కొన్ని దుకాణాల్లో కోట్ల రూపాయల్లో మరికొన్ని దుకాణాల్లో లక్షల్లోనూ వ్యాపారాలు సాగిస్తున్న ప్రభుత్వానికి చూపే అమ్మకాలు మాత్రం వేలల్లోనే కనిపిస్తు న్నాయి కొనుగోలుదారులకు బిల్లుఇస్తే ఒక రేటు లేకుండా మరొక రేటు అంటూ సామాన్య ప్రజలను బంగారంపై ధర తగ్గుతుందని ఆశ చూపుతూ తమ జేబులు నింపు కుంటున్నారు. కల్తీశాతం పెంచి భారీ మోసం.. బంగారం లో కొంతమేర రాగి కలపడం అందరికీ తెలిసిన విషయ మే అయితే ఆ శాతాన్ని భారీగా పెంచి అమ్మకాలు సాగిస్తూ వాయిదాల పద్ధతిలో బంగారాన్ని ఇస్తున్నామని మోసాలకు కొత్త రకమైన పదాన్ని వ్యాపారంగా మార్చారు. బంగారం అప్పుగా దొరుకు తుందని కొనుగోలుదారులు వాయిదా పద్ధతిలో చెల్లించడమే కదా అనుకొని మోస పోతున్నారు. కార్పొరేట్ బంగారు దుకాణాల్లో ఆభరణాల ను బంగారం శాతం ఏ మేర ఉంటుందో తెలుసుకునే పరికరాలు ఉంటాయి. వాటిలో తనిఖీ చేసుకొని మోస పోయామని లబోదిబోమంటున్నారు. రకరకాల డిజైన్లు ఇతర రాష్ట్రాల్లో తయారు చేసిన ఆభరణాలను దుకాణం అంతా నింపి 24 క్యారెట్లు 22 క్యారెట్లు హోల్ మార్కంటు నానా హంగామా చేస్తారు. చివరకు కల్తీ బంగారాన్ని అంటగడుతున్నారు, ఏదేమైనా కొనుగోలుదారులు బంగారం కొనే విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎంతోమంది తెలుపుతున్న దుకాణదారులు చేతిలో నిత్యం మోసపోతూనే ఉన్నారు. సినీ హీరోలు సెలబ్రెటీలు ద్వారా వ్యాపార ప్రకటనలు చేయించి మధ్యతరగతి వాళ్ళని ఆకర్షిస్తూ భారీగా మోసానికి తెర తీస్తున్నారు.

**నిఘావిభాగం నీలి నీడలు...** తిరుపతి ఉమ్మడి జిల్లాలో భారీగా టాక్స్ కట్టని బంగారం దిగుమతి అవుతుంటే కనీసం నామమాత్రపు తనిఖీలు కూడా జరగకపోవడం అందరిని విస్మయానికి గురిచేస్తుంది. ప్రతిరోజు తమిళనాడు చెన్నై నుండి ట్రైన్లలో బస్సుల్లో తిరుపతి, చిత్తూరు శ్రీకాళహస్తి, పుత్తూరు, నాయుడుపేట సూళ్లూరు పేట, గూడూరు వరకు విపరీతంగా బంగారం సరఫరా అవుతుంది. ఎప్పుడు కూడాఅక్రమంగా తరలిస్తున్న బంగారాన్ని పట్టుకున్న దాఖలాలుఎక్కడా ఉండవు బంగారు దుకాణాల యజమానులు అందరూ సిండికేట్గా మారి సంబంధిత అధికారులతో భారీ స్థాయిలో ముడుపు లు అందిస్తున్న వార్తలు జోరందుకున్నాయి. దీంతో ప్రతి బంగారు దుకాణదారుడు బులియన్ మాఫియాగా మారి ఆయా శాఖలకు భారీగా వార్షిక మాములు నెలమాములు అందిస్తున్నారని అందుకే ఎటువంటి చర్యలు జరగటం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. జిల్లాలో ప్రధాన దుకా ణాల్లో ఎటువంటి ఇన్కమ్ టాక్స్ రైడింగ్లు కూడా జరగక పోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. గతంలో ఇన్కమ్ టాక్స్ అధికారులు వస్తున్నారని తెలిసి ముందు జాగ్రత్తగా బంగారు దుకాణదారులందరూ షాపులు మూసి వేసి వెళ్లిన సంఘటన అందరిని విస్మయానికి గురిచేస్తుం ది. ముందుగానే సమాచారం తెలుసుకున్న దుకాణదారు లు దుకాణాలు మూసి తెలివిగా తప్పించుకుంటున్నారు. ప్రభుత్వ ఖజానాకు భారీగా గండి పడుతున్న ప్రభుత్వ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు ఉంటున్నారు. కనీసం ఇప్పటికైనా ఈ బంగారం మాఫీ ఆపై ప్రత్యేక చర్యలు తీసుకొని సామాన్య ప్రజలు కొనుక్కునే బంగారం నాణ్యమైందిగా లభించేలా దుకాణదారుల నుండి మోస పోకుండాకాపాడాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## ముగిసిన జాతీయ వర్క్ షాపు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్న్యూస్:** జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో భారతీయ భాషల ఏకీకృత పరిభాషల నిర్మాణంపై రెండు రోజులు పాటు నిర్వహించిన జాతీయ వర్క్షాప్ శుక్రవారం ఘనంగా ముగిసిం ది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భారతీయ భాషా సమితి ముఖ్య ప్రతినిధి డా. కె.గిరిధర్ రావు ముఖ్యఅతిథిగా పాల్గొని భారతీయ భాష సమితి చేస్తున్న విశేష కృషిని అభినందించారు. ఈ కార్యక్రమం సభాధ్యక్షులు విశ్వవిద్యాలయం అకాడమిక్ డీన్ ప్రొ.రజనీ కాంత్ శుక్ల మాట్లాడుతూ ఈ భారతీయ భాషల్లో నూతన శబ్దాలకి చక్కటి పరిభాషలు తయారు చేస్తూ ఆధునిక ప్రజానీకానికి భారతీయ భాషలో ఉన్న పదజాలాన్ని చక్కగా అందిస్తూ ముందుకు వెళ్లడమే వర్క్ షాప్ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యాకరణ విభాగం అధ్యక్షులు ప్రొ.పంకజ్ కుమార్ వ్యాస్, డా.ఉదయన హెగ్డే, వివిధ విభాగాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## ప్రాథమిక ఆరోగ్య కేంద్ర అభివృద్ధికి కృషి చేస్తా

**రామచంద్రపురం, మేజర్న్యూస్:** రామచంద్రపురం మండలంలోని కుప్పం బాదూరు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర అభివృద్ధికి కృషి చేస్తానని సూక్ష్మచిన్న మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధి కమిటీ డైరెక్టర్ చినబాబు అన్నారు. శు క్రవారం కుప్పం బావగారు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఈ క్రమంలోనే ఆరోగ్య కేంద్రంలో మౌలిక వసతులు, రోజువారి వ్యాధిగ్రస్తుల నమోదు పై వైద్యాధికారులు తేజశ్వరి, పూర్ణ లను అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రం అభివృద్ధికి, అవసరమయ్యే మౌలిక వసతులు ఏర్పాటుకు తమ దృష్టికి తీసుకొస్తే తాను శక్తి వంచన లేకుండా అభివృద్ధికి ప్రత్యేక చొరవ తీసుకుంటామన్నారు. ఈ నేపథ్యంలోనే వైద్య బృందం అతన్ని దుశాలవతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్ర మంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## ఉపాధ్యాయులకే విద్యార్థుల భవిష్యత్

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** ఉత్తమ విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులదే కీలకపాత్రని, ఆదిశగా విద్యార్థుల భవిష్య త్తుకు ఉపాధ్యాయులు బాటలు వేయాలని ఉయ్ సపోర్ట్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు, ఇంపాక్ట్ క్లబ్ ఇంటర్నేషనల్ రీజనల్ ప్రెసిడెంట్ తహసునిసా బేగం తెలి పారు. కొర్లగుంటలోని మోడల్ ప్రైమరీ స్కూల్లో శుక్రవారం తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మొదలియార్ కార్పొరేషన్ డైరెక్టర్ పెరుమాళ్ మధు, ఆమె హాజరై ప్రసంగిం చారు. ఆమె మాట్లాడుతూ పాఠశాలలో విద్యా అభ్యసనపై అవగాహన కల్పించారు. మధు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్య వ్యవస్థను బలోపేతం చేసేందుకు మంత్రి నారా లోకేష్ కృషిచేస్తున్నారని తెలిపారు. అనంతరం సమ్మేటివ్ వన్ పరీక్షలలో మొదటి మూడు ర్యాంకులు సాధించిన పద్దెనిమిది మంది విద్యార్థులకు తహసునిసా బేగం మొమెంటులను, మెడల్స్ ను బహుకరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ ఖాదర్ భాష, డైట్ లెక్చరర్ నీరజ, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పిల్లలు పాల్గొన్నారు.



## విద్యార్థుల అభివృద్ధిలో తల్లిదండ్రుల పాత్ర కీలకం

**యర్రావారిపాలెం, మేజర్న్యూస్:** విద్యార్థుల అభివృద్ధిలో తల్లిదండ్రుల పాత్ర కీలకమని యర్రావారిపాలెం ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ సరళ తెలిపారు. శుక్రవారం ఆదర్శ పాఠశాలలో ఉపాధ్యాయుల, తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశంలో ప్రసంగించారు. మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైనవిద్య అందిస్తున్నామన్నారు. ఉపాధ్యా యులతో పాటు విద్యార్థుల అభివృద్ధిలో తల్లిదండ్రుల పాత్ర కీలకమని అన్నారు. విద్యార్థులు పాఠశాలకు తప్పకుండా హాజరయ్యేలా చూడాలన్నారు. పాఠశాలలో క్రమశిక్షణ విలువలతో కూడిన విద్యను అందించడం జరుగుతుందన్నారు. తల్లిదండ్రులు విద్యార్థులు చెడు అలవాట్లకు లోను కాకుండా చూడాలన్నారు. మండల క్లస్టర్ ఇంచార్జి బాలకృష్ణ నాయుడు మాట్లాడుతూ పదిలో ఉత్తమ ఫలితాలు సాధిం చిన విద్యార్థులకు మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతులను అంద జేస్తామన్నారు. అనంతరం డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంలో భోజనాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్ ఉదయ్ కుమార్, ఎంపీటీసీ సునీల్, టీడీపీ యర్రావారిపాలెం పాలెం మండల అధ్యక్షులు రఘునాథ నాయుడు, ప్రధాన కార్యదర్శి మహేష్ నాయుడు, కళాశాల ఉపాధ్యాయులు అనపల ఫణి కుమార్, హెడ్ కానిస్టేబుల్ వాసుదేవరాయి, మండల ప్రజా ప్రతినిధులు, ఎస్ఎంసి కమిటీ సభ్యులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## విద్యార్థుల్లో గ్లోబల్ అవగాహన పెంపొందించాలి

**గుడిపాల, మేజర్న్యూస్:** మండలంలోని పేట ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల్లో ప్రపంచ అవగాహన, శాంతి సమన్వయ భావన పెంపొందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్ర మాన్ని పాఠశాల నిర్వాహ కులు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జీజీఎమ్ ట్రస్ట్ ప్రతినిధి చెన్నకేశవ నాయుడు, ఎంఈఓ గణపతి, ప్రధానోపాధ్యాయులు దూర్వాసులు, అలాగే స్కూల్ కమిటీ చైర్మన్ ఢిల్లీ బాయ్ పాల్గొన్నారు. చెన్నకేశవనాయుడు మాట్లాడుతూ "అంతర్జాతీయ దినోత్సవాలు విద్యార్థుల్లో విశాల దృష్టిని తీసుకువస్తా యి. ప్రపంచ సమస్యలపై అవగాహన పెరిగినప్పుడే మంచి పౌరులు తయారవుతారన్నారు. ఎంఈఓ గణపతి మాట్లాడుతూ "పాఠశాలలు విద్యార్థులకు కేవలం పాఠ్యపుస్తకాల జ్ఞానం మాత్రమే కాక, గ్లోబల్ దృష్టికోణం కూడా అందించాలి. ఈ కార్యక్రమాలు విద్యార్థుల ఆత్మ విశ్వాసాన్ని పెంచుతాయన్నారు. స్కూల్ కమిటీ చైర్మన్ ఢిల్లీ బాయ్ మాట్లాడుతూ "పాఠశాల అభివృద్ధి కోసం కమిటీ ఎల్లప్పుడు కృషి చేస్తోంది. విద్యార్థుల భవిష్యత్ కోసం ఇలాంటి విలువల ఆధారిత కార్యక్రమాలు చాలా అవసరమన్నారు. పాఠశాల ఉపాధ్యాయులంతా ఈ వేడుక విజయవంతం కావడానికి కృషి చేశారు. ఈ కార్యక్రమం లో ఐఆర్పి ఉపాధ్యాయులు వాణి భవిత ఐఈడి ఎస్.ఎస్.కుమార్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## శ్రీకాళహస్తీశ్వరస్వామి దేవస్థానం హుండీ ఆదాయం రూ.1.41కోట్లు

**శ్రీకాళహస్తి, మేజర్న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం హుండీ ఆదాయం రూ.1,41,30,077 వచ్చినట్లు ఈఓ టి.బాపిరెడ్డి తెలిపారు. శుక్రవారం ఆలయంలో గురుదక్షిణామూర్తి సన్నిధి వద్ద హుండీ లెక్కింపు కార్యక్రమం జరిగింది. ప్రధాన హుండీలుతో పాటు పరివార దేవతలు వద్ద ఉన్న హుండీలు ద్వారా బంగారం, 34 గ్రాములు, వెండి 375.800 కిలోలు, విదేశీ కరెన్సీ 108 వచ్చింది. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ కొట్టె సాయి ప్రసాద్, దేవస్థానం పాలకమండలి సభ్యులు, ఆలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.





## విద్యార్థులకు విద్యా పరికరాలు, మిఠాయిలు అందజేత

**వాకాడు, మేజర్‌న్యూస్:** వాకాడు మండలం బాలిరెడ్డిపాళెం మండల ప్రజా పరిషత్ మోడల్ స్కూల్ మెయిన్‌లో మెగా పేరెంట్, టీచర్స్ డే సందర్భంగా ప్రవాస భారతీయులు,జాంబియా దేశానికి చెందిన చిన్నారులు దీవి దేవికా సిరి, అర్జున్‌లు ప్రభుత్వ పాఠశాలల్లో జరుగుతున్న మెగా పేరెంట్, టీచర్స్‌డే సంబరాలను గమనించి వారు దాచుకున్న సొమ్ముతో 50 మంది విద్యార్థులకు విద్యాపరికరాలు, మిఠాయిలను పంచిపెట్టారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం.పద్మ చిన్నారుల దాతృత్వపు ఆలోచనకు అభినందించారు. చిన్నతనం నుంచి ప్రతి తల్లిదండ్రులు చిన్నారులకు పది మందితో పంచుకునే ఇటువంటి అలవాట్లను చేయడం చాలా గొప్ప విషయం అన్నారు. కార్యక్రమంలో ప్రవాస భారతీయులు,నేత్ర వైద్య నిపుణులు దీవి అశోక్ కుమార్, పాఠశాల ఉపాధ్యాయులు ఎం.వి.రమణయ్య, మాధవి విద్యార్థినీ, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## శివాలయంలో వరద నీటిని తోడేసి శుభ్రం చేస్తున్న భక్తులు

**వాకాడు, మేజర్‌న్యూస్:** తుఫాను కారణంగా 5' 6రోజుల పాటు భారీ వర్షాలు పడడంతో వాకాడులోని కామాక్షి దేవి సమేత నాగేశ్వరస్వామి ఆలయం నీటి మునకకు గురైంది. ఆలయంలోని ప్రధాన గర్భగుడి లోకి సైతం నీరు చేరిపోయాయి. దీంతో శుక్రవారం టిడిపి నాయకులు సన్నారెడ్డి విజయ శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో నెల్లూరు సుధాకర్ రెడ్డి శివారెడ్డి.పర్యవేక్షణలో వాకాడు గ్రామపంచాయతీ చెందిన అయ్యప్పస్వామి భక్తులు ఆలయంలోని నీటిని మోటార్ ద్వారా బయటకు తోడేసి ఆలయాన్ని శుభ్రం చేశారు.



## విలువలతో కూడిన విద్య లక్ష్యం

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** విలువలతో కూడిన విద్య లక్ష్యంగా ఉపాధ్యాయులు విద్యార్థులకు బోధన నాణ్యత పెంచాలని కథా రచయిత పేరూరు బాలసుబ్రమణ్యం అన్నారు. కొరమేనుగుంట పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు ఉమామహేశ్వరి, ఆధ్వర్యంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆ పాఠశాల పూర్వ విద్యార్థి పేరూరు బాలసుబ్రమణ్యం హాజరై రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించి విలువల విద్యా బోధనకు శ్రీకారం చుట్టడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కొరమేనుగుంట పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు ఉమామహేశ్వరి, రెడ్డెయ్య నాయుడు, ఉపాధ్యాయులు బాలసుబ్రమణ్యం, వెంకటరమణ, శాంతి కుమారి, బి.శోభ, పేరూరు శ్రీనివాసులు, అంగన్వాడి, ఆశ వర్కర్లు అంకమ్మ, సూర్య కుమారి, పూర్ణిమ, ఎస్ఎంసి చైర్మన్, సభ్యులు, పిల్లల, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## ఆత్మీయ సమావేశం - ముఖ్య అతిథిగా డాక్టర్ రష్మిత

**గుడిపాల, మేజర్‌న్యూస్:** బొమ్మసముద్రం జూనియర్ కళాశాలలో ఆత్మీయ సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయుల మధ్య అనుబంధం, విద్యా విలువలు, వ్యక్తిత్వ వికాసంపై చర్చించేందుకు ఈ కార్యక్రమాన్ని కళాశాల నిర్వహించింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ రష్మిత నాగరాజ్‌యాదవ్ హాజరై విద్యార్థులను ఉద్దేశించి విలువైన సూచనలు అందించారు. డాక్టర్ రష్మిత మాట్లాడుతూ “విద్యార్థులు కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా జీవిత విలువలను, ఆరోగ్యకరమైన అలవాట్లను అలవరచుకోవాలి. మంచి భవిష్యత్తు కోసం ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, ఆరోగ్య జాగ్రత్తలు అత్యంత కీలకమన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మాజీ ఎంపీపీ నాగరాజు యాదవ్ బిజెపి లోకల్ యూత్ లీడర్ సాయి ప్రసాద్ జిల్లా స్కిల్ డెవలప్మెంట్ ఆఫీసర్ గుణశేఖర్ జిల్లా ఫైర్ అధికారి పెద్ద రెడ్డి భూగర్భ జల ఆఫీసర్ గోవర్ధన. అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులకు జల భవిష్యత్తు ఉందని టిడిపి సీనియర్ నాయకుడు కోరాహరి ప్రసాద్ అన్నారు. శుక్రవారం పరమాల జడ్పీహైస్కూల్లో నిర్వహించినమెగా పిటిఎంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ బడుల్లో శిక్షణ పొందిన అర్హులైన ఉపాధ్యాయులచే విద్యబోధన జరుగుతుందన్నారు ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విద్యార్థుల తల్లిదండ్రులను భాగస్వాములు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## పల్స్ పోలియోను విజయవంతం చేయాలి

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** డిసెంబర్ 21నుంచి 23వరకు జరిగే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి సిహెచ్ హనుమంతరావు కోరారు. శుక్రవారం మండలంలోని పచ్చికాపలం ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో వైద్య సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. కార్యక్రమంలో ఆయుష్మాన్ భారత్, హెల్త్ అకౌంట్ కార్యక్రమం, పల్స్‌పోలియోలను సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో పచ్చికాపలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి కృష్ణచైతన్య, సిహెచ్ఓ మధుసూదన్, హెల్త్ సూపర్వైజర్ ఈశ్వరి, బాలకృష్ణారెడ్డి, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.



# దిత్వా బాధితులకు కొండేపాటి గంగాప్రసాద్ చేయూత

### కిషోర్ నాయుడు ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు పంపిణీ

**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** దిత్వా తుఫాను బాధితులకు ప్రముఖ పారిశ్రామికవేత్త కొండేపాటి గంగా ప్రసాద్ సహకారంతో స్థానిక ఎమ్మెల్యే పాశం సునీల్ ఆధ్వర్యంలో శుక్రవారం పలు గ్రామాల్లో నిత్యావసర సరుకులను తేదేపా చిట్టమూరు మండల అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడు, పలువురు నాయకులతో కలిసి పంపిణీ చేశారు. మండలంలోని కొగిలి పంచాయితీలోని రాఘవేంద్రపురం, ఎల్లూరు పంచాయతీలోని గొల్లలనట్టు, సన్నారెడ్డి కండ్రిగ, గుణపాడు పంచాయితీలోని మామడితోపు గిరిజన కాలనీలలో ఆయా పంచాయతీల నాయకుల చేతుల మీదుగా నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. దిత్వా తుఫాను దాటికి నాలుగు రోజుల నుండి పనులు లేక, నిరాశ్రయులైన గిరిజనులకు తమ వంతు బాధ్యతగా బియ్యం, పప్పులు, నూనె, కూరగాయలను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో



చిట్టమూరు పీఏసీఎస్ అధ్యక్షులు గుండుబోయిన కస్తూరయ్య, తిరుపతి పార్లమెంటరీ రైతు అధికార ప్రతినిధి, వాకాడు ఏఎంసి డైరెక్టర్ మారంరెడ్డి జనార్ధన్ రెడ్డి,మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు షేక్ రషీద్, మండల రైతు అధ్యక్షులు దువ్వూరు సుధాకర్ రెడ్డి, నాయకులు గణపతి, శ్రీహరి రెడ్డి, ముజ్మీర్, నాగూర్, ఎస్సై చిన్న బలరామయ్య, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం

**ఐరాల (మేజర్‌న్యూస్):** మండల విద్యాశాఖ అధికారి కార్యాలయ ఆవరణలో భవితకేంద్రంలో శుక్రవారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం ఎంఈఓ రుశేంద్రబాబు, సమగ్ర శిక్ష అభియాన్ భవిత కేంద్రం సహిత ఉపాధ్యాయులు కవిత, సురేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీడీవో చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు. ఎంపీడీవో మాట్లాడుతూ దివ్యాంగుల పట్ల తల్లిదండ్రులు అలసత్వం చూపకుండా, భవిత కేంద్రంలో చేర్చాలని దివ్యాంగులు ఎంతోమంది ఉన్నత చదువులు చదివి ఉన్నతాధికారులుగా విధులు నిర్వహిస్తున్నారన్నారు. అలాగే ఎంఈఓ రుశేంద్రబాబు మాట్లాడుతూ అంగవైకల్యం శరీరానికి కానీ మనసుకు కాదని, డబ్బు కోసమో, ఆస్తి కోసం మేనరికపు వివాహాలు చేసుకోవడం వల్ల దివ్యాంగులుగా పిల్లలు పుడుతున్నారని, అంగవైకల్యం ఉందని పిల్లలను ఇంటిలోనే ఉంచుకోకుండా భవిత కేంద్రాలలో చేర్చాలని, రాష్ట్ర ప్రభుత్వం పిల్లల కోసం అనేక సౌకర్యాలు కల్పిస్తున్నారని, వారికి మంచి పోషక ఆహారాలు అందించి, తెలివి వంతులుగా తీర్చిదిద్దే విధంగా భవిత కేంద్రాల పనిచేస్తున్నాయన్నారు. భవిత కేంద్రం సహిత ఉపాధ్యాయులు కవిత, సురేష్ మాట్లాడుతూ ప్రతి మండలంలో ఒక భవిత కేంద్రం ఉందని, పిల్లలకు ఫిజియో థెరపీ, స్పీచ్ థెరపీ, ప్రత్యేక విద్య అందిస్తున్నామని అన్నారు. అనంతరం దివ్యాంగుల పిల్లలకు చాక్లెట్లు, బిస్కెట్లు పంచిపెట్టారు. భవిత విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన దివ్యాంగుల తల్లిదండ్రులకు, పిల్లలకు భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు హరినాథ్, దివ్యాంగుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## విద్యార్థులే దేశ భవిష్యత్తుకు పునాదులు

**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** విద్యార్థులే దేశ భవిష్యత్తుకు పునాదులని తేదేపా బీసీసెల్ గూడూరు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కాపులూరు చెంచు రామయ్య ఆచారి అన్నారు. శుక్రవారం చిట్టమూరు మండలంలోని ఎల్లసిరి మెయిన్ పాఠశాలలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్న రాష్ట్ర ప్రభు త్వానికి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అభినందనలు తెలిపారు. విద్యార్థులకు చదువు పట్ల జిజ్ఞాస పెరిగేలా తల్లిదండ్రులు చొరవ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎల్లశిరి వినయవతి, ఉపాధ్యాయులు లక్ష్మీదేవమ్మ, సిహెచ్ రామ్మోహన్, సాయికృష్ణ, స్కూల్ కమిటీ చైర్మన్ దశయ్య,విఆర్ఓ కోటయ్య, పంచాయితీ కార్యదర్శి ధనలక్ష్మి,విద్యార్థుల తల్లిదండ్రులు పలువురు పాల్గొన్నారు.



## కోటలో టీచర్స్ అండ్ పేరెంట్స్ మీటింగ్

**కోట, మేజర్‌న్యూస్:** తల్లిదండ్రులు పిల్లలను బడి వరకు నడిపిస్తే, మిగిలిన జీవితమంతా బడి నడిపిస్తుందని తిరుపతి పార్లమెంట్ మైనార్టీ అధ్యక్షులు షేక్ జలీల్ అహ్మద్ పేర్కొన్నారు. కోటలో శుక్రవారం ఘనంగా మెగాపేరెంట్స్ టీచర్స్‌డే కార్యక్రమం నిర్వహించారు. టిడిపి నేత జలీల్ అహ్మద్ మాట్లాడుతూ విద్యార్థుల చదువు బాధ్యత మొదటగా తల్లిదండ్రులు తీసుకోవాలని చదువే అన్నిటికీ మూలం, చదువే జీవిత సత్యం,చదువే క్రమశిక్షణ నేర్పిస్తుందని షేక్ జలీల్ అహ్మద్ అన్నారు. గురువుల పట్ల గౌరవం ప్రదర్శించాలని. గురువులు చెప్పింది శ్రద్ధగా విని నేర్చుకోవాలన్నారు. విద్యార్థులు వారు ఎంచుకున్న రంగంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలన కోరుకుంటున్నానని జలీల్ అహ్మద్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఎంపీటీసీ శంషుద్దీన్, టీడీపీ జిల్లా కార్యదర్శి తూపిలి రాధాకృష్ణారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి తిరుమల శెట్టి కోటేశ్వరరావు, మైనార్టీ నాయకులు షేక్ నౌసాద్ బాష, హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, స్కూల్‌కమిటీ చైర్మన్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.




## వృత్తి విద్య కోర్సులు చదివితే తక్షణ ఉపాధి అవకాశం

**కుప్పం, మేజర్‌న్యూస్:** విద్యార్థుల సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ (విద్యార్థులు తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశం) ప్రభుత్వ వృత్తివిద్యా కళాశాలలో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రెస్కో చైర్మన్ వి.జీ.ప్రతాప్ కుమార్ పాల్గొని ప్రసంగిస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆలోచనలకు అనుగుణంగా విద్యాశాఖ మంత్రి నారాలోకేష్ ఆలోచనలకు ప్రతిరూపంగా మెగాపేటియం ప్రతి స్కూల్లో కళాశాలలో నిర్వహించడం విద్యాశాఖలోనే విప్లవాత్మకమైన నిర్ణయమన్నారు. ఈ సమావేశం ద్వారా విద్యార్థుల ప్రగతిపైన ప్రణాళికలు రచించి వారిప్రగతికి దోహదపడేలా చర్యలు చేపట్టే విధంగా ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. తక్షణ ఉపాధి అవకాశాలకు వృత్తి విద్యా కోర్సులే శరణ్యం అన్నారు. విద్యార్థులు వృత్తి విద్యా కోర్సులపై ఆసక్తి చూపించి త్వరగా తమ జీవితాలలో స్థిరపడాలని ఆకాంక్షించారు. అదేవిధంగా వృత్తి విద్యా కళాశాలలో ఏర్పాటుచేసిన అన్ని కోర్సులు లాభాలను పరిశీలించి విద్యార్థులలో అవగాహన కల్పించారు. నర్సింగ్, మెడికల్ ల్యాబ్ విద్యార్థులు ప్రతాప్‌కి కొంతమంది తల్లిదండ్రులకు బిపి, బ్లడ్ టెస్ట్ చేయించారు. కళాశాల ఆవరణంలో చెట్లను నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ జ్యోతి స్వరణ్, సీనియర్ అధ్యాపకులు జగదీష్‌బాబు, షహీన్ తాజ్, శ్రీనివాస మూర్తి, రెడ్డి నాయక్, నాయకులు రాష్ట్ర బెస్త సంఘం డైరెక్టర్ కలై సెల్వి. మునియప్ప పాల్గొన్నారు.





**ప్రకటన**

చిత్తూరు జిల్లా చౌడేపల్లి మండలం చారాల గ్రామం దళిత వాడ నందు గల శ్రీ నడి వీధి గంగమ్మ మరియు శ్రీ సీతారామాంజ నేయ స్వామి దేవస్థానము దేవాదాయ శాఖ నందు రిజిస్టరు చేయుటకు ఏమైనా అభ్యం తరము ఉన్న యెడల ఈ వార్త ప్రచురితమైన 15 దినములలో శ్రీయుత జిల్లా దేవాదాయ శాఖ అధికారి మదనపల్లి వారికి తెలియపరచ వలసినదిగా దేవస్థానము నిర్వాహ కులు తెలుపుకొనుచున్నారు.

# కూటమి ప్రభుత్వం విద్య వ్యవస్థను ప్రతిష్ట పరిచింది

**- విద్య వ్యవస్థలో మౌలికమైన మార్పులు**
**- బాలికల కళాశాలలో అదనపు గదులను ప్రారంభించిన ఎమ్మెల్యే నాని**

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు, సంయుక్తంగా విద్యావ్యవస్థను ప్రతిష్ట పరిచి, విద్యావ్యవస్థలో మార్పులు తీసుకొని రావడం జరిగింది అని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు. శుక్రవారం చంద్రగిరి బాలికల కళాశాల ఆవరణంలో 14 లక్షల 75 వేల రూపాయలతో దాతల సహాయంతో నూతనంగా నిర్మించిన గదులను శాసనసభ్యులు పులివర్తి నాని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ప్రారంభోత్సవానికి చేసిన ఎమ్మెల్యేకు కళాశాల ప్రిన్సిపల్ రాజశేఖర్, మండల అధికారులు స్థానిక నాయకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం కళాశాలలో విద్యార్థులకు మెరుగైన సదుపాయాలు కల్పించాలని దృఢ సంకల్పంతో పని చేస్తున్నట్లుగా చెప్పారు కళాశాల అభివృద్ధికి ముందుకు





వచ్చిన దాతలకు అభినందనలు తెలిపారు. గత వైసిపి ప్రభుత్వం విద్యారంగాన్ని సర్వ నాశనం చేశారని ఆరోపించారు కూటమి ప్రభుత్వం రాకతో విద్యా వ్యవస్థను ప్రతిష్ట పరిచి, విద్యార్థులకు కావాల్సిన అన్ని వస్తువులను కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు. కళాశాల అభివృద్ధికి ముందుకు వచ్చిన దాతలను ఎమ్మెల్యే సన్మానం వేసి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. విద్యార్థులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు కళాశాల సిబ్బంది, కూటమి నాయకులు, కార్యకర్తలు విద్యార్థులు, పాల్గొన్నారు.

# ఎర్రచందనం స్మగ్లరుకు ఐదేళ్ల జైలు శిక్ష : రూ.6లక్షల జరిమానా

**- తీర్పు వెల్లడించిన ఆర్‌ఎస్ఎస్ ఏడీజే కోర్టు న్యాయమూర్తి**

**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్ :** ఎర్రచందనం అక్రమ రవాణా చేస్తూ పట్టుబడిన స్మగ్లరుకు ఐదేళ్ల జైలు శిక్ష, రూ. 6లక్షలు జరిమానా విధిస్తూ ఆర్ఎస్ఎస్ ఏడీజే కోర్టు న్యాయమూర్తి నరసింహమూర్తి శుక్రవారం తీర్పు నిచ్చారు. రాష్ట్ర శేషాచలం రిజర్వు అటవీ ప్రాంతంలో జరుగుతున్న ఎర్రచందనం అక్రమ రవాణాను అరికట్టే లక్ష్యంతో ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధక దలం కఠిన చర్యలు అమలు చేస్తోంది. ఆర్ఎస్ఎ ఎస్టీఎఫ్ హెడ్‌ఎల్ సుబ్బారా యుదు రూపొందించిన ప్రత్యేక కార్యాచరణ మేరకు టాస్క్ ఫోర్సు ఎస్పీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎఎస్పీ కులశేఖర్ పర్యవేక్షణలో గతంలో నమోదయ్యి, కోర్టులో విచారణ దశలో ఉన్న కేసుల గురించి ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ అలుగురి అమర నారాయణ ద్వారా పగడ్బందీగా సాక్ష్యాధారాలను నిరూపించి ముద్దాయిలకు శిక్షలు పడే విధంగా ప్రణాళికలు రూపొందించారు. ఇందులో భాగంగా క్రైమ్ నెంబరు 12/2016 కేసులో ఈ ముద్దాయి తిరుపతి జిల్లా తిరుమల, తుంబురు తీర్థం పరిధిలో అరెస్టయ్యాడు. ఈ వ్యక్తి తమిళనాడు, వేలూరు జిల్లాకు చెందిన పలని లక్ష్మణన్, కాగా ఇతని నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి ఈ స్మగ్లరుకు ఐదేళ్ల జైలు శిక్షతో పాటు రూ. 6లక్షల జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. తదుపరి కోర్టు ఆదేశాలు మేరకు అతనిని నెల్లూరు సెంట్రల్ జైలులో అప్పగించడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ లోని శేషాచలం రిజర్వు ఫారెస్టులోని అతి విలువైన సహజ సంపద ఎర్రచందనం చెట్లను నరికి అక్రమ రవాణా చేయడం, అడవిలోకి అక్రమంగా ప్రవేశించే నేరస్తులకు ఇది ఒక హెచ్చరికగా పరిగణించబడుతుందని టాస్క్ ఫోర్సు ఎస్పీ పి. శ్రీనివాస్ తెలిపారు.



# స్క్రబ్ టైఫస్ నియంత్రణకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలి - ఎంపీ గురుమూర్తి



**తిరుపతి రెవెన్యూ, మేజర్ న్యూస్:** చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో స్క్రబ్ టైఫస్ కేసులు వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు, వైద్య శాఖ అత్యంత అప్రమత్తంగా ఉండాలని తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా స్క్రబ్ టైఫస్ అత్యధికంగా నమోదవుతున్న జిల్లాల్లో చిత్తూరు ముందంజలో ఉండడం ఆందోళనకు గురిచేస్తోందని ఎంపీ తెలిపారు. తిరుపతి జిల్లాలో కూడా కేసులు పెరుగుతున్నాయి కావున ఈ వ్యాధిని నిర్లక్ష్యం చేయకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రతి ప్రభుత్వ ఆసుపత్రి, ప్రాథమిక, కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాల్లో పరీక్షా సదుపాయాలు, అవసరమైన మందులు సమృద్ధిగా ఉండేలా వైద్య శాఖ తక్షణం చర్యలు తీసుకోవాలని ఎంపీ కోరారు. చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా వైద్యాధికారులకు పిలుపునిచ్చారు. స్క్రబ్ టైఫస్ ప్రారంభ దశలో గుర్తిస్తే పూర్తిగా నయమయ్యే వ్యాధి కాబట్టి ప్రజలు భయపడకుండా జాగ్రత్తగా ఉండాలని, ఏ చిన్న అనుమానం వచ్చినా సమీప ఆసుపత్రిలో వెంటనే వైద్య పరీక్షలు చేయించుకోవాలని ఎంపీ గురుమూర్తి కోరారు.

# తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు సంబంధాలు బాగుంటే పిల్లల భవిష్యత్తు బాగుంటుంది : ఎమ్మెల్సీ శ్రీకాంత్

**కుప్పం, మేజర్ న్యూస్:** ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు పరిచయాలు బాగుంటే విద్యార్థుల భవిష్యత్తు బాగుంటుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ అన్నారు. కుప్పం పట్టణ పరిధిలోని కేజీబీవీ బాలికల పాఠశాలలో మెగా పేరెంట్స్ టీచర్ మీటింగ్ లో శుక్రవారం ఆయన పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థుల చదువు, ప్రగతి వివరాలను తల్లిదండ్రులు తెలుసుకునేందుకు వీలుగా ప్రభుత్వం అన్ని



పాఠశాలల్లో ఈ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పిల్లల విద్యాభివృద్ధి, ప్రగతి, మౌలిక సదుపాయాలు పాఠశాలల బలోపేతం చేయడానికి తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశం నిర్వహిస్తుందని అన్నారు. అదే విధంగా తల్లిదండ్రులకు ఎన్ని పనులు ఉన్నా పాఠశాలకు వెళ్లి మా పిల్లలు ఎలా చదువుతున్నారు అని ఉపాధ్యాయులను అడిగితే మీ పిల్లలు లోటుపాట్లు తెలియజేస్తారని అప్పుడే మీ పిల్లలు గురించి తెలుసుకుని ఇంటి వద్ద ఎలా చదివించాలి అర్థం అవుతుంది. అప్పుడే పిల్లలు బాగుపడతారని ఆయన అన్నారు. గురువును పూజిస్తే దేవుడిని పూజించినట్లేనని ఉపాధ్యాయుల పట్ల విద్యార్థులు గౌరవంతో ఉండాలని అప్పుడే పిల్లలకు చదువు బాగుంటుంది అని మంచి నడవడిక వస్తుందని ఆయన అన్నారు. ఉపాధ్యాయులు మంచి అలవాట్ల గురించి మంచి గుణాలు గురించి ఉపయోగాలు చెప్పారని తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ పార్టీ అధ్యక్షులు కాణిపాకం వెంకటేష్, కౌన్సిలర్లు జిమ్ దాము, ఎం.ఆర్.సురేష్, మరియు విద్యార్థులు, తల్లి తండ్రులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చిన్నతనం నుంచే చక్కటి నడివడికను అలవర్చుకోవాలి. ఎంపీడీఓ

**తడ మేజర్‌న్యూస్:** మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తడ మండల అభివృద్ధి అధికారి శేఖర్ నాయక్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు, మండల విద్యాశాఖ అధికారులు కెజె వేములు, మల్లికార్జున్ రావు, పాఠశాల ప్రిన్సిపల్ మోహన్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు. పాఠశాలలోని సమస్యలను విద్యార్థుల తల్లిదండ్రులు సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. అందుకు ఎంపీడీవో , పాఠశాల ప్రిన్సిపల్ మండల విద్యాశాఖ అధికారులు స్పందించి తగు వివరణ ఇచ్చారు. పాఠశాలకు కాంపౌండ్ వాల్ శాంక్షన్ అయిందని ఎంపీడీవో తెలియజేశారు విద్యార్థులు చదువుతోపాటు నైతిక విలువలు పెంపొందించుకోవాలని దానికి తల్లిదండ్రులు తగిన బాధ్యత తీసుకోవాలని తెలియజేశారు అదేవిధంగా పాఠశాలలో కూడా ఉపాధ్యాయ బృందం బాగా కృషి చేసి మంచి ఫలితాలు తేవాలని కోరారు. విద్యార్థులను ప్రతి రోజు బడికి క్రమం తప్పక పంపాలని ఇంటి దగ్గర కూడా బాగా చదివించాలని తెలియజేశారు. పదవ తరగతి విద్యార్థులకు100 రోజులు ప్రోగ్రాం శనివారం నుండి ప్రారంభమవుతుందని తెలియజేశారు. ఎన్ ఎం ఎస్ కు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నట్లు మరియు పదవ తరగతి, ఇంటర్ విద్యార్థుల మీద కూడా ప్రత్యేక తరగతులు నిర్వహించబోతున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.




# ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** పద్మావతి మహిళా జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి.భువనేశ్వరి సూచనల మేరకు ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో 50 మంది విద్యార్థినులు నవంబర్ 27 నుంచి ఏడు రోజులు పాటు ప్రజలకు అవసరమయ్యే వివిధ కార్యక్రమాలపై తిరుపతి రూరల్ మండలం పేరూరు పంచాయతీలోని హరిపురం కాలనీ లోని అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా మొదటిరోజు హరిపురం కాలనీలో వీధులను శుభ్రం చేసి అదే కాలనీలోని ప్రాథమిక పాఠశాల ప్రాంగణాన్ని పరిశుభ్రపరిచారు. రెండవ రోజు ఇంటింటికి వెళ్లి వివిధ ఆరోగ్య సూత్రాలని తెలియజేశారు. మూడవరోజు దంతాల పరిశుభ్రతపై పాఠశాల పిల్లలకు అవగాహన కల్పించారు. నాలుగవ రోజు ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని ర్యాలీగా వెళ్లి అవగాహన కల్పించి, అనంతరం కాలనీలో మొక్కలు నాటారు. ఐదవ రోజు పర్యావరణ కాలుష్యం, ప్లాస్టిక్ వాడడం వల్ల వచ్చే నష్టాన్ని వివరించారు. ఆరవ రోజు మహిళల సామాజిక ఆర్థిక స్థితి పైన అవగాహన కల్పించారు. ఏడవ రోజు మహిళల సాధికారత, జీఎస్టీ పైన అవగాహన కల్పించారు. చివరి రోజు కళాశాల ప్రిన్సిపల్ ఎన్ఎస్ఎస్ శిబిరాన్ని సందర్శించారు. విద్యార్థులు ఈ దశలోనే సేవా భా వాన్ని అలవర్చుకోవడానికి ఇది చక్కటి వేదికని ప్రిన్సిపల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ఇంచార్జ్ అధ్యాపకులు డా.శారద, డా. రాజేంద్ర ప్రసాద్, హరికృష్ణ పాల్గొన్నారు.




# వ్యక్తి అనుమానాస్పద మృతి

**పెద్దపంజాణి, మేజర్ న్యూస్:** మండలంలోని రాయలపేట పంచాయతీ చిలకపుత్తూరు గ్రామంలో గురువారం ఓ వ్యక్తి మరణించిన తీరు పలు అనుమానాలకు తావిస్తోంది. పెద్దపంజాణి మండలం చిలకపుత్తూరు గ్రామంలో అగిస్తప్ప కుమారుడు హరినాథ్ అనే వ్యక్తి కూలి తో జీవనం సాగించేవాడు. ఈ క్రమంలో గురువారం రాత్రి తను బాదుగకు ఉంటున్న ఇంటిలో వృషణాలు లేకుండా విగత జీవిగా ఉండడాన్ని గమనించిన స్థానికులు బంధువులకు సమాచారం ఇచ్చారు. విషయం తెలుసుకున్న



బంధువులు చిలాకపుత్తూరు కు వచ్చి చూడగా బాదుక్కుంటున్న ఇంటిలో వృషణాలు కొరుక్కు తినేసిన స్థితిలోమరణించడం వల్ల అనుమానాలను వ్యక్తం చేశారు. కాగా మరణించిన హరినాథ్ తాగుడుకు బానిసవడం వలన ఆ చేతన స్థితిలో పడి ఉండగా పందికొక్కులు వృషణాలను తినేశాయా,లేదా మరెవరైనా ఈ పని చేశారా అనే అనుమానాలు వ్యక్తం చేస్తుండగా ఈ మృతి పై పలు ఊహాగానాలు వ్యక్తమవుతున్నాయి. మృతుడి సోదరుని ఫిర్యాదు మేరకు పెద్దపంజాణి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. వివరాలు తెలియాల్సి ఉంది.



## బడి చేరాలంటే బురద తొక్కాల్సిందే..

**– ఓజిలి హై స్కూల్ విద్యార్థులు నరకయాతన**

**ఓజిలి, మేజర్‌న్యూస్:** బురదలో పయనిస్తే కానీ. బడికి చేరడం సాధ్యం కానీ దయనీయ పరిస్థితి. ఓజిలి జడ్పీ ఉన్నత పాఠశాల వెళ్లే రోడ్డు అధ్వానంగా తయారైంది. చినుకు పడితే చాలు విద్యార్థులు బురద దాటి బడికి వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. దారంతా బరదమయం కావడంతోప్రతీరోజు ఇబ్బందులు తప్పడం లేదు. ఓజిలి మండల కేంద్రంలోని హైస్కూల్ లో దాదాపు విద్యార్థులు 200 మంది విద్యనభ్యసిస్తున్నారు. కాగా తుఫాను ప్రభావంతో మండలం లో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో చినుకులు పడితే చాలు విద్యార్థులు పాఠశాలకు వెళ్లా లంటేనే జంకుతున్నారు. అలాగే ప్రభుత్వ ఆసుపత్రికి రోగులు, వృద్ధులు, వికలాంగులు, గర్భిణీలు ఆసుపత్రికి, పాఠశాలలకు వెళ్లాలంటే బురద దాటి పాఠశాలకు వెళ్లి పాఠాలు వినాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. హైస్కూల్‌కు, ప్రభుత్వాసుపత్రికి వెళ్లే రహదారికి మార్గమైనప్పటికీ అధికారులు పాలకులు అలసత్వం వల్ల విద్యార్థులు, వృద్ధులు, వికలాంగులు, గర్భిణీలు ఈ దారిన వెళ్లాలంటే నాన్న అవస్థలు పడుతున్నారు. నిత్యము ఈ రహదారి గుండా వాహనరాక పోకలతో పాటు విద్యార్థులు, ప్రజలు, నిత్య ప్రయాణం సాగిస్తున్నారని, నలుగురికి ఉపయోగపడే రహదారిని అభివృద్ధి చేయకపోవడం దారుణమన్నారు. రహదారులు ఉన్నచోటే నిర్మించి చేతులు దులుపుకున్నారని అధికారుల తీరుపై స్థానికులు విమర్శిస్తున్నారు. కాగా పలు మార్లు స్థానికులు, విద్యార్థుల తల్లిదండ్రులు, అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు, పాలకులు స్పందించి పాఠశాలకు వెళ్లే దారిలో సీసీ రోడ్డు వేసి ఇబ్బందులు లేకుండా చూడాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## తల్లిదండ్రులు ప్రతి రోజూ కనీసం కొంత సమయం పిల్లలకు కేటాయించాలి : ఎస్పీ తుషార్ డూడి

**– చిత్తూరులో తల్లితండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం**
**– ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ హాజరు**



**చిత్తూరు క్రైమ్, మేజర్‌న్యూస్:** చిత్తూరు పి.సి.ఆర్. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన "తల్లితండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం 3.0" కార్యక్రమానికి జిల్లా ఎస్పీ తుషార్ డూడి, ప్రధాన అతిథిగా హాజరయ్యారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తో ప్రత్యక్షంగా మాట్లాడి, పిల్లల ప్రవర్తన, ఫోన్ వినియోగం, డ్రగ్స్ బెట్టింగ్ వంటి ప్రమాదకర అలవాట్లపై విస్తృత అవగాహన కల్పించారు. తల్లిదండ్రులు ప్రతి రోజు కనీసం కొంత సమయం పిల్లలకు కేటాయించి, వారు ఏం చేస్తున్నారు, రోజువారీ ప్రవర్తనలో ఏవైనా మార్పులు ఉన్నాయా అనేది గమనించడం అత్యంత ముఖ్యమని ఎస్పీ సూచించారు. "చిన్న వయస్సులో ఫోన్ వినియోగం పెరిగిపోవడంతో పిల్లలు తెలియని యాప్స్‌లోకి వెళ్లే ప్రమాదం ఎక్కువ. అందుకే తల్లిదండ్రుల శ్రద్ధ మరింత అవసరం" అని తెలిపారు. పొగాకు పదార్థాలు, గుట్కా, పాన్ మసాలా, అశ్లీల



కంటెంట్, ఆన్‌లైన్ బెట్టింగ్ వంటి అలవాట్లు విద్యార్థుల్లో పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేసిన ఎస్పీ "పిల్లల స్నేహితుల వర్గం ఎలా ఉందో తల్లిదండ్రులు తెలుసుకోవాలి. చెడు స్నేహితులు మంచి భవిష్యత్తును పాడు చేస్తారు" అని హెచ్చరించారు. స్కూల్ డ్రాప్‌అవుట్లు డ్రగ్స్ వైపు మళ్లే అవకాశాలు అధికమని తెలిపారు. "డ్రాప్‌అవుట్లను తిరిగి స్కూల్‌కు తీసుకురావడంలో పోలీస్, టీచర్స్, తల్లిదండ్రులు కలిసి పనిచేయాలి" అని స్పష్టం చేశారు. స్కూల్ ప్రాంగణంలో మత్తు పదార్థాలు విక్రయించే వారిని తక్షణం 112కు సమాచారమివ్వాలని సూచించారు. విద్యార్థులకు ఉద్దేశించి, "ప్రతి విద్యార్థి తన లక్ష్యంపై దృష్టి పెట్టాలి. సోషల్ మీడియా, చెడు అలవాట్లు, చెడు స్నేహితుల ప్రభావం జీవితాన్ని దారి తప్పిస్తాయి" అని ప్రేరణాత్మక సందేశం ఇచ్చారు. సమావేశం అనంతరం జిల్లా స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీల్లో విజయం సాధించిన గర్ల్స్ టీంకు ఎస్పీ స్వయంగా గోల్డ్ మెడల్స్, ట్రోఫీని అందజేశారు. క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, ధైర్యాన్ని పెంచుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు 1 టౌన్ ఇన్స్పెక్టర్ మహేశ్వర్, పాఠశాల ప్రిన్సిపాల్ పూర్వాని, తల్లిదండ్రులు, టీచర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

## పులికాట్ సరస్సుకు జలకళ విహంగాలతో కిల కిల

**సూళ్లూరుపేట : మేజర్‌న్యూస్:** బంగాళాఖాతంలో ఏర్పడుతున్న వరస తుఫాన్ ల ప్రభావంతో కురిసిన భారీ వర్షాలతో పులికాట్ సరస్సుఅలలతో జలకళను సంతరించు కుంది. ప్రతి సంవత్సరం శీతాకాలంలో కొన్ని వేల కిలో మీటర్ల నుంచి వచ్చే వలస విదేశీ



విహంగాలతో పులికాట్ సరస్సు లో విదేశీ విహంగాలు కిల కిల రాగాలతో సందడి చేస్తూ పర్యా టకులను ఆకట్టు కొంటున్నాయి. సూళ్లూరుపేట నుండి శ్రీ హరి కోటకు వెళ్లి రోడ్డుకి ఇరు వైపుల ఉన్న పులికాట్ లో దేశి విదేశీ విహం గాలు ఆహార వేటలో ఉంటూ పక్షులు వేసే విన్యాసాలు చేస్తూ పర్యాటకులను సందడి చేస్తున్నాయి. ప్రస్తుతం ఫ్లెమింగోలు ఫెలికాన్స్, పెయింటెడ్ స్టార్ట్స లాంటి విదేశీ విహంగాలు గుంపులు గుంపులుగా విచ్చేసి. వేల సంఖ్యలో వచ్చి తమ వేటను కొనసాగిస్తున్నాయి. ఇవి శీతాకాలం అక్టోబరు నెల నుండి మార్చి వరకు ' విదేశీ వలస పక్షులు నెల పట్టు వెదురు పట్టు, శ్రీ హరి కోట,ప్రాంతాల లో ఉన్న చెరువులో ఉన్న చెట్లు పైన గూడులు కట్టుకుని గుడ్లు పెట్టి పులికాట్ సరస్సును ఆహార కేంద్రంగా ఏర్పరుచు కుని అనంతరం పిల్లలను చేసుకుని ఆరు నెలల పాటు ఉండి తరువాత పిల్లలకు రెక్కలు వచ్చి స్వతహాగా ఎగరె సమయంలో వాటిని తిరిగి తీసుకు పోవడం జరుగుతుంది.



## ప్రభుత్వ పాఠశాలపై నమ్మకం పెరిగేలా విద్యా బోధన

**– కలెక్టర్ సుమిత్ కుమార్**
**– స్ఫూర్తివంతమైన కథలు చదవండి**
**– ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్**
**– తుమ్మిందపాళ్యం ఉన్నత పాఠశాలలో ఘనంగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం**



చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్ : ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం పెరిగేలా విద్యాబో ధన చేయాలని, ఇందుకోసం ఉపాధ్యాయులు కృషి చేయాలని కలెక్టర్ సుమిత్ కుమార్ చెప్పా రు. శుక్రవారం ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ తో కలిసి చిత్తూరు రూరల్ మండలం తు మ్మిందపాలెం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మెగా తల్లిదం డ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం 3.0లో పాల్గొన్నారు. సందర్భంగా ఎమ్మెల్యే, కలెక్టర్ విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడారు. మీ ఆశయం ఏంటి ఆశయం సాధించడానికి ఏం చేస్తున్నావు అంటూ ఆప్యాయంగా మాట్లాడారు. వారి తల్లిదండ్రులతో మాట్లాడారు. కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి విద్యార్థిపైన నెలకు రూ.5వేల నుంచి 7,500 ఖర్చు చేస్తుందని, ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం మరింత పెంచాలన్నారు. అందుకోసమే ప్రభుత్వం మెరుగైన సౌకర్యాలతో పాటు, పర్యవేక్షణ, పిల్లల ప్రగతిని తల్లిదండ్రులకు వివరించాలని ఉద్దేశంతో సమావేశాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రతి విద్యార్థి పాఠశాల తర్వాత ఏం చేస్తున్నారు. స్నేహితులెవరు, ఏం చదువుతున్నారు అనే విషయాలపై తల్లిదండ్రులు కొంత సమయం వెచ్చించి తెలుసుకోవాలని, ప్రతిరోజు వారితో కొంత సమయం మాట్లాడాల న్నారు. ఎమ్మెల్యే గురజాల మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందించేందుకు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారు కృషి చేస్తున్నారని, నేటితరం విద్యా అవసరాలకు అనుగుణంగా సరికొత్త సిలబస్ ను రూపొందించే పనిలో ఉన్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులతో మాక్ అసెంబ్లీని విజయవంతంగా నిర్వహించారన్నారు. ఇలాంటి కార్యక్రమాల వల్ల ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులు బెరుకు వదిలి ధైర్యంగా మాట్లడేందుకు వీలు కలుగుతుందన్నారు. విలువలు, క్రమశిక్షణతో కూడిన విద్య ద్వారానే జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని, ఇందుకోసం విద్యార్థులు స్ఫూర్తివంతమైన వ్యక్తుల కథలను చదవాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాలను, కలెక్టర్ కార్యాలయాన్ని సందర్శించి పాలనా వ్యవహారాలపై అవగాహన పెంచుకొని ఆ దిశగా భవిష్యత్తు వైపు అడుగులు వేయాలన్నారు. కార్యక్రమంలో చుడా చైర్ పర్సన్ కఠారి హేమలత, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, రాష్ట్ర వన్నియకుల క్షత్రియ కార్పొరేషన్ అధ్యక్షుడు సీఆర్ రాజన్, టౌన్ బ్యాంక్ చైర్మన్ కే రమేష్, ఎంఈవోలు సెల్వరాజ్, మోహన్, పాఠశాల కమిటీ చైర్మన్ కృష్ణమూర్తి, సర్పంచ్ సురేష్, హెచ్ఎం సుజాత, స్థానిక నాయకులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పిల్లల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాలి : శాప్ చైర్మన్ రవి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** తల్లిదండ్రులు విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి వారిని ప్రోత్సహించాలని శాప్ చైర్మన్ రవి నాయుడు పిలుపునిచ్చారు. సత్యనారాయణపురం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో శుక్రవారం మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశం ఆ స్కూల్ హెచ్ఎం డి సంధ్యారాణి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని చదువుల తల్లి సరస్వతి దేవికి పూజ నిర్వహించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ క్రీడలు విద్యలో ఒక అంతర్భాగమని, విద్యార్థుల వ్యక్తిత్వ వికాసంలో క్రీడలకు ఉన్న ప్రాధాన్యతను తెలియజేశారు. ప్రభుత్వ ప్రాధాన్యతతో రాష్ట్రవ్యాప్తంగా క్రీడా మౌలిక సదుపాయాలు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయని, తిరుపతిని క్రీడా హబ్‌గా రూపుదిద్దుకుంటోందని తెలిపారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ చూపుతున్న క్రీడాకారులకు ఆర్థిక సహాయాలు, శిక్షణా సదుపాయాలు, స్పెషల్ క్యాంపులు వంటి అనేక ప్రోత్సాహాలు ప్రభుత్వం అందిస్తున్నదని వెల్లడించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మధ్య సమన్వయం విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో అత్యంత కీలకమని పేర్కొన్నారు. పిల్లల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం, ముఖ్యంగా క్రీడలపై ఆసక్తి ఉన్న విద్యార్థులను సరైన దారిలో నడిపించడం తల్లిదండ్రుల బాధ్యత అని చెప్పారు. క్రీడల ద్వారా క్రమశిక్షణ, ఆరోగ్యం, జట్టు భావన వంటి విలువలు అభివృద్ధి చెందుతాయని ఆయన సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం దొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తూ పోషక ఆహారాన్ని అందిస్తుందని తెలిపారు. తల్లికి వందనం పథకం అర్హులైన ప్రతి తల్లి ఖాతాలోకి జమ చేస్తున్నామన్నారు. పాఠశాల పరిసర ప్రాంతాలలో గంజాయి ఎవరైనా సేవిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్పొరేటర్ అన్న అనిత యాదవ్



మాట్లాడుతూ రానున్న పదవ తరగతి పరీక్షలలో మంచి ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు. నాణ్యమైన విద్యను ప్రభుత్వ పాఠశాలలో అందిస్తున్నారని, ప్రభుత్వం అందించే ప్రతి సంక్షేమ పథకాన్ని తల్లిదండ్రులు పొందాలన్నారు. పాఠశాల విద్యార్థి అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ముందుగా ప్రధానోపాధ్యాయురాలు డి సంధ్యారాణి స్కూల్ వార్షిక నివేదికను చదివి వినిపించారు. అనంతరం స్కూల్లో విద్యార్థులు చేపట్టిన సైన్స్ ఎగ్జిబిషన్ ను ఆయన పరిశీలించారు. అలాగే విద్యార్థులు వేషిన పెయింటింగ్స్ ను పరిశీలించి అభినందించారు. అలాగే స్కూల్ ఆవరణలోని అన్ని ప్రదేశాలను పరిశీలించి స్కూలుకు అవసరమైనవి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జి పంకజాక్షి, ఎస్ రణమ కుమార్, ఎస్వీ చలపతి, టి సుశీల, తాతయ్య గుంట గంగమ్మ ఆలయ చైర్మన్ నైనార్ మహేష్ యాదవ్, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ కుమార్ తోట వాసు, ఎస్సీ కార్పొరేషన్ కుమారిమ్మ, టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంటు అధ్యక్షులు కొట్టే హేమంత్ రాయల్, శ్రీనివాస యాదవ్, రఫీ, నాగరాజు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## పరిశుభ్రతే ఆరోగ్యానికి మొదటి మెట్టు

**గుడిపాల : మేజర్‌న్యూస్:** స్థానిక ఎస్‌ఎన్‌ఆర్ కళాశాల విద్యార్థులతో కలిసి గుడిపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పరిశుభ్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని వైద్యాధికారి డాక్టర్ సంధ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామ ప్రజల్లో ఆరోగ్య సూత్రాలను పాటించే అలవాటును పెంపొందించాలనే ఉద్దేశంతో కార్యక్రమాన్ని నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ కార్యక్రమాధికారి అర్జున్ ప్రత్యేకంగా పాల్గొని, యువతలో సేవాభావం పెంపొందించడమే ఎన్‌ఎస్‌ఎస్ లక్ష్యమని, గ్రామ పరిశుభ్రతకు విద్యార్థులు ముందుండాలని సూచించారు. డాక్టర్ మాట్లాడుతూ "పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా డెంగీ, టైఫాయిడ్, వైరల్ ఫీవర్ వంటి వ్యాధులను ముందుగానే నివారించవచ్చు. ప్రతి ఇంటిలో శుభ్రమైన నీరు, చెత్తను సరైన విధంగా పారబెట్టడం, కాలువల పరిశుభ్రత పాటించడం తప్పనిసరి" అని తెలిపారు. స్‌ఎన్‌ఆర్ కళాశాల విద్యార్థులు గ్రామంలోని ప్రధాన వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు, ఆరోగ్య కేంద్ర సిబ్బంది . సిఎన్‌ఆర్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.



## విజయవంతంగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం

**బైరెడ్డిపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని పాఠశాలల్లో శుక్రవారం పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నారు. ప్రతి పాఠశాలలోనూ ప్రధానోపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులను ఆహ్వానించి వారితో కలవడం జరిగినది. విద్యార్థుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు,ప్రభుత్వం నుండి వస్తున్న సహాయ సహకారాల గురించి వారికి తెలపడం జరిగినది. ఈ కార్యక్రమాలలో మండల ఎంఈఓ లు,పోలీసు శాఖ,ఆరోగ్య శాఖ,మండల నాయకులు పాల్గొన్నారు.



## చదువే ప్రతి విద్యార్థి జీవితానికి పునాది

**పెనుమూరు, మేజర్‌న్యూస్:** విద్య లేని వాడు వింత పశువు అన్న నానుడి ఎంత అక్షర సత్యమో నేడు ప్రపంచ దేశాలలో విద్య కున్న ప్రాముఖ్యత ఏ ఒక్కటికి లేదని మండల అభివృద్ధి అధికారి నీల కంఠేశ్వర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని లక్కలపూడి వండవూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తల్లితండ్రుల, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న తల్లిదండ్రుల ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం విద్యార్థుల ఎదుగుదలకు ఒక వేదిక తయారైంది అని తెలిపారు. ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు ఉపాధ్యాయులు సమన్వయంతో సమానమైన విద్యను బోధించాలి అని తెలిపారు. అప్పుడే పునాది గట్టి పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాధాకృష్ణ, పాఠశాల కమిటీ చైర్మన్ మానస, ద్రౌపతి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## హిందువులకు జగన్ క్షమాపణ చెప్పాలి

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** హిందువుల మనోభావాలు దెబ్బ తీసేలా మాట్లాడిన జగన్ క్షమాపణ చెప్పాలని తెలుగు యువత ప్రధాన కార్యదర్శి రాగల ఆనంద గౌడ్ డిమాండ్ చేశారు. శ్రీవారి హుండీ పై అవహేళనగా మాట్లాడడం సరికాదని, కలియుగ దైవం శ్రీవారితో పెట్టుకుంటే జగన్ అనంత లోకాలకు వెళ్లడం ఖాయమని హెచ్చరించారు. శుక్రవారం ఎస్వీ యూనివర్సిటీలో రాష్ట్ర తెలుగు యువత నాయకులు గుర్రం శివప్రసాద్, అబ్బూరిచంద్రబాబు నాయుడు తో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అహంకారంతో మాట్లాడితే దేవుడు క్షమించడని, జగన్మోహన్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. పరకామణి చోరీ కేసు విషయంలో అహకారంతో జగన్ మాట్లాడిన తీరును హిందూ సమాజం క్షమించదన్నారు. హుండి చోరీ చేస్తే తప్పేంటీ అని మాట్లాడడం సరికాదన్నారు. శ్రీవారి హుండి నుంచి రూపాయి తీసినా పాపమే అలాంటింది పరకామణి చోరీ ఏదో చిన్న చోరీ అనేందుకు ఎంత ధైర్యం ఉండాలన్నారు. శ్రీవారి హుండి విషయంలో జగన్ బహిరంగ క్షమాపణ చెప్పి లెంపలు వేసుకోవాలన్నారు.



## నేటి నుంచి 100రోజుల యాక్షన్ ప్లాన్

**– పరువు దక్కించుకునే జిల్లా విద్యాశాఖ యత్నం**

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** జిల్లా విద్యాశాఖ పది ఫలితాలపై ప్రత్యేక దృష్టి సారించింది. ఇందులో భాగంగా శనివారం నుంచి 100రోజుల యాక్షన్ ప్లాన్ను అమలు చేయనుంది. గత ఏడాది రాష్ట్ర వ్యాప్తంగా పది ఫలితాల్లో జిల్లా స్థాయి ర్యాంకు 19కి పడిపోయింది. దీంతో ఇటు రాష్ట్రా స్థాయి అధికారులు. కలెక్టర్ జిల్లా పేరు ప్రతిష్టలు దిగజారి పోవడంతో ప్రత్యేక దృష్టి సారించారు. గత ఏడాది కంటే పదవతరగతి ఫలితాలు మెరుగు పరిచి రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానాన్ని సాధించాలని ప్రత్యేక ప్రణాళికలు చేపట్టారు. ఇందులో భాగంగా 100 రోజుల యాక్షన్ ప్లాను అధికారులు రూపకల్పన చేశారు. మార్చి 16 నుంచి పదవ తరగతి పరీక్షలు జరగనున్న నేపథ్యంలో జిల్లాలోని ప్రతి ప్రభుత్వ పాఠశాలలో పదవతరగతి చదువుతున్న విద్యార్థులకు వచ్చే మూడు నెలలు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్లు డీఈఓ కేవీఎన్ కుమార్ తెలిపారు. ప్రధానంగా విద్యలో వెనుకబడిన విద్యార్థులకు ఉదయం, సాయంత్రం స్పెషల్ క్లాసులు నిర్వహించాలని ఆయన ఆదేశించారు. ప్రతి విద్యార్థిని సంబంధిత ఉపాధ్యాయులు ఎడాప్ట్ చేసుకొని, వారి అభ్యసన స్థాయిని నిరంతరం పరిశీలించాలని డీఈఓ ఉపాధ్యాయులను ఆదేశించారు. ఏదైనా సబ్జెక్టులో వెనకబడి ఉన్న విద్యార్థులకు ప్రత్యేక పాఠాలు, రివిజన్ సెషన్లు నిర్వహించాలన్నారు. ప్రతిరోజు ఒక సబ్జెక్టు చొప్పున రివిజన్ చేయాలని, ప్రతి విద్యార్థి తప్పనిసరిగా ఉత్తీర్ణత సాధించే విధంగా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలన్నారు.

## చంద్రన్న పాలనలో విద్యకు ప్రాధాన్యం

**– ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి**

**వి.కోట, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారథ్యంలో విద్యకు అధిక ప్రాధాన్యత కల్పించడంతో పాటు డ్రగ్స్ నిర్మూలనపై కఠినంగా వ్యవహరిస్తోందని పలమనేరు శాసనసభ్యులు అమర్నాథ్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం నిర్వహిస్తున్న మెగా పేరెంట్ టీచర్స్ సమావేశాలలో భాగంగా స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన సమావేశానికి ఎమ్మెల్యే శుక్రవారం ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో పాఠశాలల బలోపేతానికి పటిష్టమైన విద్యావ్యవస్త కు ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తోందన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు తల్లికి వందనం కింద విద్యార్థుల తల్లుల వ్యక్తిగత ఖాతాలకు నగదు జమ చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా వ్యవస్థను బలోపేతం చేసే లక్ష్యంతో నిరుద్యోగ నిర్మూలల్లో భాగంగా మెగా డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయులను పెద్ద ఎత్తున నియమించి పాఠశాలలలో ఉపాధ్యాయుల ఖాళీలను భర్తీ చేయడం జరిగిందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను పాఠశాలలు




కళాశాలలకు పంపిన తర్వాత వారిపై ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని సూచించారు. పలమనేర్ నియోజకవర్గ ప్రాంతం కర్ణాటక సరిహద్దులో ఉన్నందున విద్యార్థులు అప్రమత్తంగా మెలగాలని డ్రగ్స్ , గంజాయి, తదితర మత్తు పదార్థాల కు ఇతర దురలవాట్లకు దూరంగా ఉండాలని హితవుపలికారు. కళాశాల ప్రాంగణానికి అవసరమైన తాగునీటి బోరు కు నూతన మోటర్ ను మంజూరు చేస్తున్నట్లు వారు హామీ ఇచ్చారు. సమావేశ అనంతరం వి.కోట మండలానికి చెందిన షికారిలు తమకు శాశ్విత నివాస గృహాలు మంజూరు చేయాలని ఎమ్మెల్యేకు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బాలకృష్ణారెడ్డి, మాజీ ఏఎంసి చైర్మన్ రామచంద్ర నాయుడు,రాష్ట్ర వేర్ హౌస్ కార్పొరేషన్ డైరెక్టర్ రంగనాథ్,మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రాంబాబు నాయుడు, సింగల్ విండో అధ్యక్షుడు నారాయణస్వామి, హసిల్దార్ ఉదయ్ సంతోష్, ఎంపీడీవో వెంకటేశ్వర్రావు తోపాటు పెద్ద ఎత్తున స్థానిక నేతలు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్.బి. ఇన్స్పెక్టర్‌గా మురళీ మోహన్ బాధ్యతలు

**చిత్తూరు క్రైమ్, మేజర్‌న్యూస్:** జిల్లా పోలీసు విభాగంలో ఇన్స్పెక్టర్ల బదిలీలు అమలులోకి వచ్చాయి. అనంతపురం రేంజ్ డి.ఐ.జి. డా. షేముషి బాజ్పేయి ఆదేశాల మేరకు, చిత్తూరు జిల్లా ఎస్పీ తుషార్ డూడి పర్యవేక్షణలో జరిగిన తాజా బదిలీల్లో పలమనేరు అర్బన్ ఇన్స్పెక్టర్‌గా పని చేస్తున్న మురళీ మోహన్‌ను జిల్లా స్పెషల్ బ్రాంచ్ (ఎస్.బి.) ఇన్స్పెక్టర్‌గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి.ఉత్తర్వులు వెలువడిన వెంటనే మురళీ మోహన్ శుక్రవారం ఉదయం చిత్తూరు ఎస్.బి. కార్యాలయంలో కొత్త పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా అధికారులు, సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా స్థాయిలో శాంతి భద్రతల పర్యవేక్షణలో స్పెషల్ బ్రాంచ్ కీలక పాత్ర పోషిస్తుందని, కొత్త బాధ్యతలను సమర్థంగా నిర్వహిస్తానని మురళీ మోహన్ తెలిపారు.చిత్తూరు జిల్లా పోలీసింగ్‌లో సమాచార సేకరణ, ఇంటెలిజెన్స్ మానిటరింగ్, చట్టవిరుద్ధ కార్యకలాపాలపై ముందస్తు హెచ్చరిక వ్యవస్థను మరింత బలోపేతం చేయడంలో తన వంతు కృషి చేస్తానని ఆయన భరోసా ఇచ్చారు. జిల్లా ప్రజల భద్రత, శాంతి నిర్వహణ, నేరాల నిరోధక చర్యల్లో స్పెషల్ బ్రాంచ్ పాత్రను మరింత చురుకుగా ముందుకు తీసుకువెళ్లేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తున్నట్లు తెలిపారు.



## పరీక్షా ఫలితాలను తక్షణం విడుదల చేయాలి

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** ఎస్వీయూ పరిధిలో పెండింగ్లో ఉన్న ఎంబీఏ, ఎంసీఏ, పీజీ పరీక్షలకు సంబంధించి మొదటి సెమిస్టర్ పరీక్షల ఫలితాలను తక్షణం విడుదల చేయాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశారు ఈ మేరకు శుక్రవారం రెక్టార్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వైకాపా ఎస్వీయూ విద్యార్థి విభాగం అధ్యక్షులు ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ పలు పీజీ కోర్సులకు సంబంధించి పరీక్షలు జరిగిన నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు ఫలితాలను విడుదల చేయకపోవడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల జీవితాలతో వర్సిటీ ఎగ్జామినేషన్ సెక్షన్ అధికారులు ఆడుకుంటున్నారని మండిపడ్డారు. అలాగే పరీక్ష ఫీజులు పెద్ద ఎత్తున పెంచారని వాటి తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌ఈయూ జిల్లా కార్యదర్శి హెచ్ లోకేష్, ఏపీవీహెచ్‌ఎస్ అధ్యక్షులు ముని, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ప్రవీణ్ కుమార్, ఎన్‌ఎస్‌ఈయూఐ జిల్లా కార్యదర్శి శివ బాలాజీ పాల్గొన్నారు.




## 10వరకు ఓపన్ స్కూల్ పరీక్షల ఫీజు గడువు

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** జిల్లాలో ఓపన్ స్కూల్ ద్వారా పదవతరగతి, ఇంటర్మీడియడ్ పబ్లిక్ పరీక్షలకు హాజరుకానున్న విద్యార్థులు ఈనెల 10వ తేదీలోపు పరీక్ష ఫీజులు చెల్లించాలని డీఈఓ కేవీఎన్ కుమార్ ఒక ప్రటకనలో తెలిపారు. ఈ మేరకు ఏపీ సార్వత్రిక విద్యాపీఠం ఉత్తర్వులు జారీ చేసిందని తెలిపారు. అపరాధ రుసుము రూ. 25 లతో ఈనెల 12వరకు, రూ.50ల అపరాధ రుసుముతో ఈనెల 15వరకు చెల్లించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.



## ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలకు మంచి భవిష్యత్తు ఉంటుంది : విప్ థామస్

**గంగాధర నెల్లూరు, మేజర్ న్యూస్:** ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందని విప్, మ్మెల్యే డాక్టర్ బి ఎం థామస్ అన్నారు. ఆయన శుక్రవారం తుం గుండ్రం హైస్కూల్లో జరిగిన మెగా పేరెంట్స్ టీచర్స్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేట్ స్కూల్ కన్నా ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందిస్తున్నామని విద్యార్థులు ఇప్పటినుంచి క్రమశిక్షణతో చదివి మంచి స్థాయిలో స్థిరపడి మన దేశానికి సేవ చేయాలని అన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి లోకేష్ ప్రభుత్వ పాఠశాలలపై ప్రత్యేక దృష్టి సారించారని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు అన్ని చర్యలు చేపట్టారు అన్నారు. స్కూల్ కమిటీ చైర్మన్ సుధాకర్ ఆధ్వర్యంలో పాఠశాలకు కాంపౌండ్ వాల్ కిచెన్ రూమ్ కావాలని వినతి పత్రం అందించారు ఆయన స్పందిస్తూ శాంక్షన్ చేయాలని అధికారులను ఆదేశించారు తరువాత గ్రామ సచివాలయ పరిధిలో ఏర్పాటుచేసిన ప్రజా వేదికలో ఆయన పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కృష్ణమ నాయుడు శ్రీధర్ యాదవ్ స్వామి దాస్ అరుల్ నాదన్ కొత్త వెంకటాపురం నరసింహనాయుడు నియాజ్ ఆలీ నీరజార్చుల రెడ్డి జీవరత్నం శాంత కుమార్ నరసింహనాయుడు రాఘవేంద్ర సంపత్ అధికారులు ఎంపీడీవో మనోహర్ గౌడ్ ఎంఈఓ గుణశేఖర్ రెడ్డి హెచ్‌ఎం రాజేందర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం

**గుడిపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని చీకటిపల్లి మోడల్ ప్రైమరీ పాఠశాల నందు తల్లిదండ్రుల ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారి శ్రీదేవి, మండల జడ్పిటిసి కృష్ణమూర్తి, సర్పంచ్ నారాయణ ముఖ్య అతిథులుగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినట్లు పాఠశాల ఉపాధ్యాయులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశానుసారం విద్యార్థుల తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మధ్య స్నేహ సంబంధమైనటువంటి అనుబంధం ఏర్పడాలనే ఉద్దేశంతో ఇటువంటి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం ఎంతో సంతోషకరమని తెలిపారు. ఇలాంటి కార్యక్రమంలో వలన పాఠశాలలో విద్యాబోధన పిల్లల అభివృద్ధి గురించి తల్లిదండ్రులకు తెలుసుకోవడానికి సులభంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో దాతలు సుబ్రమణ్యం, మునస్వామి, మురుగేష్, పాఠశాలకు కుర్చీలను వితరణ చెప్పినట్లు పాఠశాల అధ్యాపకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శరత్ చంద్ర, సహాపధ్యాయులు భాస్కర్, ఉప సర్పంచ్ సుబ్రహ్మణ్యం తల్లిదండ్రులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# పిల్లల ఉన్నత భవిష్యత్ ప్రభుత్వం కృషి



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** పిల్లల బంగారు భవిష్యత్తు కోసం రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఎంతో కృషి చేస్తున్నారని టిడిపి జిల్లా ప్రచార కార్యదర్శి దొడ్ల కరుణాకర్ రెడ్డి అన్నారు. తుమ్మలగుంట ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు తల్లిదండ్రులు సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. పిల్లల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. తల్లిదండ్రుల కష్టాలు పాదయాత్రలో నేరుగా చూసిన మంత్రి నారా లోకేష్ కుటుంబంలో పెద్దదిగా తోడుంటానని, చెప్పిన మాట ప్రకారం కుటుంబంలో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి 15000 చొప్పున తల్లికి వందనం అందజేసిన నాయకుడు మంత్రి నారా లోకేషన్ గుర్తు చేశారు. పిల్లలకు యూనిఫామ్ ప్రవేట్ స్కూల్ కంటే మెరుగ్గా డిజైన్ చేసి అందించారన్నారు. తల్లిదండ్రులు దగ్గరుండి తమ పిల్లలకు మంచి విద్యను అందించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించి నేరుగా వారికి వడ్డించి ఎలా ఉందో అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, టిడిపి అధ్యక్షుడు పార్లపల్లి భరత్ కుమార్ రెడ్డి, భాను, రాజశేఖర్, ముఖేష్ రెడ్డి, శీను, ముని, సుమన్ పాల్గొన్నారు.

# బడి పిలుపు-వికసిత్ ఆంధ్రకు మలుపు



**కుప్పం, మేజర్‌న్యూస్:** బడి పిలుపు-వికసిత్ ఆంధ్రకు మలుపు అని తెలుగుదేశం పార్టీ నాయకులు సత్యేంద్ర శేఖర్ అన్నారు.ప్రభుత్వ ఆదేశాలతో చేపడుతున్న మెగా తల్లిదం డ్రులు-ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం 3.0 'బడి పిలుపు-వికసిత్ ఆంధ్రకు మలుపు' అని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, క్లస్టర్ ఇంచార్జ్ సత్యేంద్ర శేఖర్ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని దలవాయి కొత్తపల్లి లోప్రాథమిక ఉన్నత పాఠశాలలో నిర్వహించిన తల్లితండ్రులు, ఉపాధ్యాయులు ఆత్మీయ సమావేశంకు ఆయన పాల్గొన్నారు.పాఠశాలల మౌలిక వసతులు, అభివృద్ధి, విద్యార్థుల ప్రగతి, మధ్యాహ్న భోజనం, పరీక్షా ఫలితాలు ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ మణి, కౌన్సిలర్ కస్తూరి వేలు, నాయకులు పాల్గొన్నారు.

# రైతులు ఎరువులను వినియోగించుకోవాలి



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం పంపిణీ చేస్తున్న సబ్సిడీ ఎరువులను రైతులు వినియోగించుకోవాలని గంగాధర నెల్లూరు నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు గురుసాల కిషన్ చంద్ అన్నారు. మండలంలోని బ్రాహ్మణపల్లి పంచాయతీలోని రైతు భరోసా కేంద్రంలో వ్యవసాయదారులకు సబ్సిడీ ఎరువులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు, జీడి నెల్లూరు నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ వి ఎం థామస్ ఆదేశాల మేరకు రైతులకు సబ్సిడీ ఎరువులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షుడు బట్టి చాణిక్య ప్రతాప్, యువ నాయకులు రోహిత్, బాలాజీ, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# తల్లిదండ్రులు అధ్యాపకుల సమావేశం



**శాంతిపురం, మేజర్‌న్యూస్:** శాంతిపురం మండల పరిషత్ పాఠశాలలో శుక్రవారం ప్రధానోపాధ్యాయులు మనీ మాట్లాడుతూ అధ్యాపకుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా అధ్యాపకులు విద్యార్థుల విద్య విద్యాప్రోగతి సైక్షనిక ప్రవర్తన భవిష్యత్తు లక్షణాల తదితర అంశాలపై తల్లిదండ్రులకు ఉపాధ్యాయులు మధ్య అవగాహన పెంపొందించడంతో పాటు విద్యార్థుల విద్య ప్రమాణాలు మెరుగు పడేందుకు దోహదపడతాయి ప్రతి విద్యార్థి ప్రగతి పత్రాన్ని ఉపాధ్యాయులు వ్యక్తిగతంగా తల్లిదండ్రులకు అందించి పిల్లల అభివృద్ధి చెందాల్సిన రంగాలు వంటి అంశాలను వివరంగా తెలియజేసి అవకాశం కల్పించినందుకు రాష్ట్ర ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యార్థుల తల్లిదండ్రులు తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. విద్యా కమిటీ చైర్మన్ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పేటలో ఘనంగా వేనాటి ముని రెడ్డి వర్ధంతి



**సూళ్లూరుపేట రూరల్, మేజర్‌న్యూస్:** సూళ్లూరుపేట నియోజక వర్గంలో తెలుగు దేశం పార్టీకి అండగా ఉంటూ పార్టీ అభివృద్ధికి. సహకరిస్తూ పార్టీ అధ్యక్షులు దివంగత నేత మాజీ ముఖ్య మంత్రి నందమూరి తారక రామ రావు, ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడుకి అత్యంత సన్నిహితంగా ఉంటూ తెలుగు దేశం పార్టీలో అనేక పదవులు పొంది ఆ పదవులకే వన్నె తెచ్చిన దివంగత నేత వేనాటిముని రెడ్డి, వర్ధంతిని ఆయన సోదరుడు వేనాటి రామచంద్రా రెడ్డి, అభిమానులు చిట్టేటి పేరుమాళ్ళు ఆధ్వర్యంలో శుక్రవారం ముని రెడ్డి, చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయిన రామచంద్రా రెడ్డి మాట్లాడుతూ ఆనాటి రాజకీయాలలో మా అన్న తెలుగు దేశం పార్టీబ లో పేతం చేసిన సంగతి తెలిసిందే గతంలో వేనాటి అంటే తెలుగు దేశం, తెలుగు దేశం అంటే వేనాటి కుటుంబం, అని అన్నారు. అనంతరం పేదలకు అన్న దానం చేశారు. ఈ కార్యక్రమంలో బుల్లి రెడ్డి, చంద్రారెడ్డి, విజయలక్ష్మి,శ్రీనివాసులు రెడ్డి, సుబ్రమణ్యం, అభిమానులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతోనే ఉత్తమ భవిష్యత్..క్రీడాభివృద్ధికి ప్రభుత్వం చేయూత : ఎమ్మెల్యే నాని

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** క్రీడలతోనే విద్యార్థుల ఉత్తమ భవిష్యత్తు అని, ఆ దశగా ప్రతి విద్యార్థి విద్యుతో పాటు క్రీడారంగంలో రాణించాలని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని ఆకాంక్షించారు. ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ రెండవ దశ క్రీడా సాంస్కృతిక పోటీలను శుక్రవారం చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి నాని ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటపాటలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందించి చదువులో మరింత ముందుకు వెళ్ళడానికి తోడ్పడుతాయని, విద్యార్థుల సమగ్ర ప్రగతికి దోహదం చేస్తాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడాభివృద్ధికి విద్యార్థులలో క్రీడా నైపుణ్యాలను పెంపొందించడానికి క్రీడారంగంలో మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యమిచ్చి ప్రోత్సహిస్తుందని, వ్యవసాయ విశ్వవిద్యాలయ విద్యార్థిని విద్యార్థులు వ్యవసాయ రంగంతో పాటు క్రీడల్లో రాణించాలని, తద్వారా విద్యార్థులలో క్రీడా స్ఫూర్తిని నింపడానికిసమగ్ర అభివృద్ధికి తోడ్పడుతుందని తెలిపారు. మన రాష్ట్ర ప్రభుత్వం రైతాంగ అభివృద్ధికి ఎన్నో కార్యక్రమాలను చేపట్టిందన్నారు. ఈ క్రీడా పోటీలలో యూనివర్సిటీ పరిధిలోని 19 కళాశాలల నుండి విచ్చేసిన 642 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన వర్సిటీ విద్యార్థి వ్యవహారాల డీన్ డాక్టర్ జి రామచంద్రరావు మాట్లాడుతూ రెండవ దశ క్రీడా సాంస్కృతిక పోటీలు నేటి నుంచి నాలుగు రోజులపాటు వివిధ అంశాలలో నిర్వహిస్తున్నామని తెలిపారు. క్రీడాకారులకు వ్యవసాయ కళాశాల అన్ని ఏర్పాట్లు చేసామన్నారు. వ్యవసాయ వర్సిటీ డీన్ డాక్టర్ చెరుకూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ క్రీడలు, సాంస్కృతిక వక్తృత్వ పోటీలలో పాల్గొనడం ద్వారా విద్యార్థుల మనోవికాసానికి దోహదం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల అసోసియేటెడ్ డాక్టర్ ఎం రెడ్డి శేఖర్ ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం అసోసియేట్ డైరెక్టర్ వి సుమతి, కళాశాల ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ రవికాంత్ రెడ్డి, విద్యార్థి వ్యవహారాల ఇంచార్జ్ డాక్టర్ కే హరిప్రసాద్, వ్యవసాయ కళాశాల అధ్యాపక బోధనేతర సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు ఎన్జీరంగా వర్సిటీ పరిధిలోని వివిధ కళాశాల నుంచి విచ్చేసిన ఫిజికల్ డైరెక్టర్లు పాల్గొన్నారు.





# ఘనంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం

**ఐరాల మేజర్‌న్యూస్:** మండల విద్యాశాఖ అధికారి కార్యాలయ ఆవరణలో భవిత కేంద్రం నందు శుక్రవారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం ఎంఈఓ రుశేంద్రబాబు , సమగ్ర శిక్ష అభియాన్ భవిత కేంద్రం సహిత ఉపాధ్యాయులు కవిత, సురేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీడీవో చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ దివ్యాంగుల పట్ల తల్లిదండ్రులు అలసత్వం చూపకుండా, భవిత కేంద్రంలో చేర్చాలని దివ్యాంగులు ఎంతోమంది ఉన్నత చదువులు చదివి ఉన్నతాధికారులుగా విధులు నిర్వహిస్తున్నారన్నారు. ఎంఈఓ మాట్లాడుతూ అంగవైకల్యం శరీరానికి కానీ మనసుకు కాదని, డబ్బు కోసమో, ఆస్తి కోసం మేనరికపు వివాహాలు చేసుకోవడం వల్ల దివ్యాంగులుగా పిల్లలు పుడుతున్నారని, దీనిపై అనేక స్వచ్ఛంద సంస్థలు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారన్నారు. అనంతరం దివ్యాంగుల పిల్లలకు చాక్లెట్లు, బిస్కెట్లు, బహుమతులు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు హరినాథ్, భవిత కేంద్రం సహిత ఉపాధ్యాయులు కవిత, సురేష్ దివ్యాంగుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# సత్యవేడు నియోజకవర్గ అభివృద్ధికి ప్రజాదర్బార్ ఓ వారధి

**- కూరపాటి శంకర్ రెడ్డి**



**సత్యవేడు, మేజర్‌న్యూస్:** ప్రజా సమస్యలపై ప్రతి శుక్రవారం ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న ప్రజాదర్బార్ కార్యక్రమం సత్యవేడు ని యోజక వర్గం టిడిపి ప్రోగ్రాం కోఆర్డినేటర్ శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో పిచ్చాటూరులో జరిగింది. ప్రజా సమస్యలపై నిర్వహిస్తున్న ప్రజాదర్బార్ కార్యక్రమానికి ప్రజల నుండి విశేష స్పందన లభించింది. పింఛన్లు, రేషన్‌కార్డు, హౌసింగ్, రెవిన్యూ సమస్యలపై సుమారు 200 అర్జీలు వచ్చాయి. ప్రజా దర్బార్ కార్యక్రమం వలన సత్యవేడు నియోజకవర్గ అభివృద్ధికి ఒక వారిది లాగ ఉపయోగపడుతుందని, మారుమూల గ్రామ పంచాయతీల నుండి మండల హెడ్ క్వార్టర్లలో ఉండే సమస్యలు ఈ ప్రజా దర్బార్ ద్వారా ప్రభుత్వం దృష్టికి వెళ్లడం వలన సమస్యల పరిష్కారం ద్వారా నియోజకవర్గాల అభివృద్ధికి దోహదపడుతుందని నియోజకవర్గంలో ప్రతి శుక్రవారం ప్రజాదర్బాల్లో సమస్యలపై వస్తున్న అర్జీలను పరిశీలించి స్థానికంగా ఉన్న టిడిపి నాయకులు ద్వారా సంబంధిత అధికారుల సహకారంతో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నానని ఆయన తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులతో పాటు, స్థానిక పిచ్చాటూరు మండల టిడిపి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి పోటీల్లో రోసనూరు విద్యార్థులు



**పెళ్లకూరు, మేజర్ న్యూస్ :** రెజ్లింగ్ రాష్ట్ర స్థాయి పోటీల్లో మండలం నుండి రోసనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపిక అయ్యినట్లు రెజ్లింగ్ కోచ్ బి.ఉదయ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ నెల 8 వ తేదీ నుండి 12 వ తేదీ వరకు ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలో బాలియాలో జరుగుతున్న రాష్ట్ర స్థాయి పోటిల్లో కె.ముత్యాలయ్య, టి.పావని ఎంపిక అయ్యినట్లు వారు తెలిపారు.దీంతో రాష్ట్ర స్థాయి పోటిల్లో ఎంపికైన విద్యార్థులను పలువురు అభినందించారు.

# వృత్తి విద్య కోర్సులు చదివితే తక్షణ ఉపాధి అవకాశం



**కుప్పం, మేజర్‌న్యూస్:** విద్యార్థుల సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ ప్రభుత్వ వృత్తి విద్యా కళాశాలలో శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రెస్కో చైర్మన్ వి.జీ. ప్రతాప్ కుమార్ పాల్గొని ప్రసంగిస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచనలకు అనుగుణంగా విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆలోచనలకు ప్రతిరూపంగా మెగాపేటియం ప్రతి స్కూల్లో కళాశాలలో నిర్వహించడం విద్యాశాఖలోనే విప్లవాత్మకమైన నిర్ణయం అన్నారు. ఈ సమావేశం ద్వారా విద్యార్థుల ప్రగతి పైన ప్రణాళికలు రచించి వారి ప్రగతికి దోహదపడేలా చర్యలు చేపట్టే విధంగా ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ జ్యోతి స్వరణ్, సీనియర్ అధ్యాపకులు జగదీష్ బాబు, షహీన్ తాజ్, శ్రీనివాసమూర్తి, రెడ్డి నాయక్, నాయకులు రాష్ట్ర బెస్త సంఘం డైరెక్టర్ కలై సెల్వి. మునియప్ప, తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులు-అధ్యాపకుల ఆత్మీయ సమావేశం



**గుడిపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని సోడిగానిపల్లి జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన తల్లిదండ్రులు -అధ్యా పకుల సమావేశం (పిటిఎమ్) ఏర్పాటు చేశారు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం, మండల అధ్యక్షులు సుబ్రహ్మణ్యం, మాజీ అధ్యక్షులు, రాష్ట్ర వాల్మీకి సంఘం డైరెక్టర్ బాబు నాయుడు , పలువురు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధ్యాపకులు విద్యార్థుల విద్యా పురోగతి, హాజరు, శైక్షణిక ప్రవర్తన, భవిష్యత్ లక్ష్యాలు తదితర అంశాలపై తల్లిదండ్రులకు వివరించారు.

# ఘనంగా ప్రపంచ మృతికా దినోత్సవం




**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** పద్మావతి మహిళ డిగ్రీ, పీజీ కళాశాలలోని బోటనీ, జాగ్రఫీ పర్యావరణ శాస్త్ర విభాగాల ఆధ్వర్యంలో ప్రపంచ మృతికా దినోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డా. తిరుమల నారాయణమ్మ అధ్యక్షతన జరిగింది. ఆమె మాట్లాడుతూ భూమి మీద ఉన్న సమస్త జీవరాసులకు మట్టి జీవనాధారం అన్నారు, మనుషులు తీసుకొనే ఆహారంలో 95 శాతం మట్టి నుంచే వస్తుందని, మిగతా 5 శాతం సముద్రాలు, నదుల నుంచి వస్తుందని తెలియజేశారు. అవసరానికి మించి మానవ కార్యకలాపాల వల్ల రాను రాను మట్టి ఆరోగ్యం క్షీణించడంతో మనుషుల ఆరోగ్యం దెబ్బతింటున్నది కనుక భూమిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరినీ తెలిపారు. ఈ కార్యక్రమంలో డా.జి భద్రమణి, డా.బి జ్యోతి, సూపరింటెండెంట్ శాంతి, డా.ఆర్ శ్యామల, డా.చంద్రశేఖర్ రెడ్డి, జి సుధాకర, డా జె రాధాకృష్ణ, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

# ఇది మన ప్రభుత్వం.. మంచి పథకాలు, అభివృద్ధి ముఖ్యమంత్రి ప్రధాన లక్ష్యం

**ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ లబ్ధిదారులకు గృహ మంజూరు పత్రాల పంపిణీ**



**చిత్తూరు బ్యూరో, మేజర్‌న్యూస్:** ఇది మంచి ప్రభుత్వం ఈ ప్రభుత్వం ద్వారా ప్రజలకు మంచి పథకాలు, అభివృద్ధి సాధ్యమవుతుందని భావించి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముందుకు సాగుతున్నారని ఎమ్మెల్యే గురజాల జగన్‌మోహన్ పేర్కొన్నారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన, ఎన్టీఆర్ అర్బన్ హౌసింగ్ పథకంలో భాగంగా శుక్రవారం చిత్తూరు నగరపాలక కార్యాలయంలో ఏర్పాటు కార్యక్రమంలో లబ్ధిదారులకు గృహనిర్మాణ మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అంటేనే పేదలకు అండగానిలిచే పార్టీ అని, పేదల సొంతింటి కలలు నెరవేర్చే దిశగా గృహాల మంజూరు చేయడంతో పాటు, టిడ్కో గృహాలను నిర్మించిన ఘనత తెలుగుదేశం పార్టీదే అన్నారు. చిత్తూరులో పూరి గుడిసెలు లేకుండా అర్హులైన పేదలందరికీ ఇళ్లు నిర్మించుకునేలా చర్యలు తీసుకుంటామన్నారు. చిత్తూరు సమగ్ర అభివృద్ధికి గత 40 ఏళ్లుగా ఎవరూ చేయలేని విధంగా రోడ్లను విస్తరించి అభివృద్ధి చేస్తున్నామన్నారు. ప్రజల కనీస అవసరాలైన రోడ్లు, లైట్లు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. లబ్ధిదారులకు ప్రస్తుతం 662 గృహాలను మంజూరు చేస్తున్నామని, మరో దఫాలో మరిన్ని గృహాలు మంజూరు చేస్తామన్నారు. గృహాలు మంజూరైన వారికి డ్వాక్రా సంఘాల ద్వారా రుణ సాయం అందిస్తామని, ప్రతి ఒక్కరు ఇల్లు నిర్మించుకోవాలని కోరారు. పలు వార్డులకు సంబంధించి లబ్ధిదారులకు గృహ నిర్మాణ మంజూరు పత్రాలను స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి పంపిణీ చేశారు. చూడ చైర్పర్సన్ కటారి హేమలత, మేయర్ అముదలు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజాశ్రేయస్సు కోసం ప్రజలను అన్ని విధాల ఆదుకోవడం కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తున్నారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మహిళా పక్షపాతి అని మహిళల కోసం ప్రత్యేక పథకాలను అవలంబించి వారిని ఆర్థికంగా ఎదిగే విధంగా ముందుకు తీసుకెళుతున్నారన్నారు. మాజీ ఎమ్మెల్సీ దొరబాబు మాట్లాడుతూ దేశంలోనే ఆంధ్ర రాష్ట్రాన్ని ఆర్థిక అభివృద్ధి రాష్ట్రంగా మారుస్తున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకే సాధ్యమవుతుందన్నారు. కమిషనర్ పి.నరసింహ ప్రసాద్, మొదలియార్ కార్పొరేషన్ చైర్మన్ త్యాగరాజన్, హౌసింగ్ ఈఈ శంకరప్ప, డీఈ శ్రీధర్, కూటమినాయకులు వెంకటేష్ యాదవ్, శ్రీనివాసులు, గోపాలకృష్ణ, నగరతెలుగుదేశం పార్టీ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు నరేష్, పచ్చయప్ప, ఉపాధ్యక్షురాలు వరలక్ష్మి, జాతీయ బీసీసంక్షేమ సంఘం రాష్ట్ర మహిళ ప్రధాన కార్యదర్శి, 32వ డివిజన్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు హేమావతి, కార్పొరేటర్లు, మాజీకార్పొరేటర్లు ప్రమీలఆనంద్, కోలాకిరణ్‌కుమార్, క్లస్టర్ వరద రాజులు, డివిజన్ ఇన్చార్జిలు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# తిరుమలలో బయోగ్యాస్ ప్లాంట్ నిర్మాణ పనులు, ఘన వ్యర్థాల నిర్వహణపై అదనపు ఈఓ సమీక్ష

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమలలోని డంపింగ్ యార్డు వద్ద ఐఓసీఎల్ సంస్థ ఏర్పాటు చేస్తున్న బయోగ్యాస్ ప్లాంట్ నిర్మాణ పనుల పురోగతి, ఘన వ్యర్థాల నిర్వహణపై పద్మావతి అతిథి గృహంలోని సమావేశ మందిరంలో టీటీడీ అదనపు ఈఓ సి.హెచ్.వెంకయ్య చౌదరి టీటీడీ అధికారులు, ఐఓసీఎల్ ప్రతినిధులతో శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. బయోగ్యాస్ ప్లాంట్ పనులను త్వరితగతిన పూర్తి చేసి 2026 జనవరి నాటికి అందుబాటులోకి తీసుకువచ్చేందుకు ఐఓసీఎల్ ప్రతినిధులకు అవసరమైన సహకారం అందించాలని ఆయన ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అదే విధంగా ఘన వ్యర్థాలను తొలగించడం పై కూడా సంబంధిత అధికారులతో చర్చించారు. పైప్ లైన్ పనులను పూర్తి చేసి గ్యాస్ ప్లాంట్ అవసరాల మేరకు విద్యుత్ కనెక్షన్ అందించేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని చెప్పారు. గ్యాస్ ప్లాంట్ ప్రాంగణంలో కాలుష్య ద్రవాల నివారణకు అదనపు గల్పర్ మెషిన్లను ఏర్పాటు చేయాలన్నారు. టీటీడీ రవాణా విభాగం సమన్వయంతో ట్రాక్టర్లకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ వేగవంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అన్న ప్రసాద కేంద్రంలోని కిచెన్ కు బయో గ్యాస్ సరఫరా చేసేందుకు ఐఓసీఎల్ చేపట్టే బర్నర్ మాడిఫికేషన్ పనులకు అయ్యే ఖర్చును టీటీడీ భరించేందుకు అదనపు ఈవో అంగీకారం తెలిపారు. ఈ కార్యక్రమంలో టీటీడీ తరపున సిఈ సత్యనారాయణ, ఈఈ వాటర్ వర్క్స్ సుధాకర్, హెల్త్ డిప్యూటీ ఈవో సోమన్నారాయణ, ఐఓసీఎల్ ఈడీ పియూష్ మిట్టల్ (వర్చువల్), ఇంజినీరింగ్ సీజీఎం ఎలమరన్, సీఎస్ఆర్ డీజీఎం శ్రీ కైలాష్ కాంత్(వర్చువల్), డివిజనల్ హెడ్ జయంత్‌కుమార్, ఇంజినీరింగ్ ఇన్ ఛార్జ్ స్వరూప్, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# కాణిపాకం గణనాథుని హుండీ ఆదాయం రూ:1.72కోట్లు

**ఐరాల, (మేజర్‌న్యూస్):** కాణిపాకం స్వయంభూ వరసిద్ధి వినాయక స్వామి వారి హుండీ కానుకలను స్వామివారి ఆస్థాన మండపంలో శుక్రవారం ఉదయం లెక్కించగా 1, కోటి 72 లక్షలు 10, వేల021 రూపాయలు ఆదాయం వచ్చినట్లుఆలయ ఈవో కె.పెంచల కిషోర్ తెలిపారు. అందులో బంగారు 39 గ్రాములు, వెండి, 890 గ్రాములు, గో సంరక్షణ హుండీ ద్వారా 16,514 రూపాయలు, నిత్య అన్నదాన పథకం ద్వారా 22,067 వేల రూపాయలు, యుఎస్ఏ 932 డాలర్లు, యుఎఇ 520దీరామ్స్, ఇంగ్లాండ్ 10 పౌండ్స్, ఆస్ట్రేలియా 10 డాలర్స్, మలిషియా 50 రింగిట్స్, సింగపూర్ 2 డాలర్స్, సౌదీ 10 రియల్స్ వంటి ఆదాయం21 రోజులకు వచ్చినట్లు ఈఓ కె.పెంచల కిషోర్ వివరించారు. ఈహుండీ లెక్కింపు కార్యక్రమంలో డిఇఓ సాగర్ బాబు, చిత్తూరు అసిస్టెంట్ కమిషనర్ చిట్టెమ్మ, ఎఈఓలు రవీంద్ర బాబు, ప్రసాద్, ధనపాల్, ధనజయ, హరి మాధవ రెడ్డి, సిఎఫ్ఓ నాగేశ్వర్‌రావు, పర్యవేక్షకులు కోదండపాణి, శ్రీధర్‌బాబు, సేవకులు, హొంగార్డులు, ఆలయ సిబ్బంది తోపాటు కాణిపాకం యూనియన్ బ్యాంక్‌శాఖ అధికార్లు పాల్గొన్నారని ఆలయ ఈఓ కె.పెంచల కిషోర్ పేర్కొన్నారు.



# దూరవిద్య లైబ్రరీ సైన్స్ ఫలితాలు విడుదల

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:**

ఎస్వీయూ పరిధిలో దూరవిద్య ద్వారా బీఎల్బీసీ డిగ్రీ రాసిన విద్యార్థుల ఫలితాలను విడుదల చేసినట్లు డీన్ ఆచార్య సురేంద్ర బాబు, పరీక్షల నియంత్రణాధికారి డాక్టర్ రాజ మాణిక్యం ఒక ప్రటనలో తెలిపారు. అభ్యర్థులు ఫలితాల కోసం వర్సిటీ అధికారిక వెబ్సైట్ను సంప్రదించాలని సూచించారు.

# వైకుంఠ ద్వారదర్శనాల్లో సామాన్య భక్తులకు పెద్దపీట

(మొదటి పేజీ తరువాయి)



సర్వదర్శనం టోకెన్లు కేటాయింపు. మొదటి మూడు రోజులు శ్రీవాణి దర్శనాలు రద్దు. మిగిలిన 7 రోజులకుగాను ఈరోజు (5వ తేదీ )ఉదయం 10 గం.లకు శ్రీవాణి దర్శనం టికెట్లు, మధ్యాహ్నం 3గం. లకు ప్రత్యేక ప్రవేశ దర్శనం టికెట్లను ఆన్‌లైన్‌లో విడుదల చేస్తాం. (రోజుకు శ్రీవాణి దర్శనం-1,000, 15,000).జనవరి 02 నుండి 08వ తేదీ వరకు-2 ద్వారా భక్తులకు సర్వదర్శనం. ఈ 10 రోజులలో తిరుపతిలో సర్వదర్శనం టోకెన్లుజారీ చేయబడవు. ఈ 10 రోజులలో ప్రత్యేక దర్శనాలు రద్దు.స్వయంగా వచ్చే ప్రోటోకాల్ ప్రముఖులకు మాత్రమే దర్శనం. దాతలకు సంబంధించిన టికెట్లను ఈ రోజు ఉదయం 10 గం.లకు ఆన్‌లైన్‌లో బుకింగ్ కు అవకాశం. జనవరి 6, 7, 8 తేదీలలో స్థానికుల దర్శనానికి డిసెంబర్ 10వ తేదీన ఆన్ లైన్ లో బుకింగ్ కు అవకాశం. ఈ కార్యక్రమంలో టీటీడీ టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి, సీవీఎస్వో మురళీ కృష్ణ, సిఈ సత్యనారాయణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# చిన్న తరహ పరిశ్రమలపై అవగాహన

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** చిన్న తరహ పరిశ్రమలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల తోడ్పాటు అందించేందుకు తిరుచానూరు సమీపంలోని కార్పెంటర్స్ అసోసియేషన్ కార్యాలయంలో శుక్రవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంఎస్ఎంఈ ఉద్యం, జెడ్ఈడి పథకాలపై ఏజెడ్ క్వాలిటీ డెవలప్మెంట్ కంపెనీ సీఈవో కాళ్ళ జగపతి, జెడ్ఈడి ప్రాజెక్ట్ కోర్డినేటర్ కమశ్యామల దుర్గా నిర్వహించారు . ప్రభుత్వము ఉద్యం, జెడ్ఈడి సర్టిఫికెట్‌ను కేంద్ర ప్రభుత్వం చిన్న తరహ పరిశ్రమలు ఉచితముగా అందజేయడం జరుగుతోందన్నారు. కొత్తగా వ్యాపారం ప్రారంభించే యువ పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వం నుంచి వచ్చే సబ్సిడీలోని ప్రయోజనాల వారికి వివరించారు. ఈ యొక్క కార్యక్రమంలో కార్పెంటర్స్ సోదరులు 300 మంది పాల్గొనడం జరిగినది. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి అయినటువంటి వెలిగారం కుప్పాచారి, అలాగే అధ్యక్షులు కె.వి రత్నమాచారి పాల్గొన్నారు.

# కనుమ రహదారిలో వైభవంగా అక్కగార్లకు కార్తీకమాస పూజలు

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల మొదటి కనుమ రహదారిలో గల అక్కగార్ల గుడిలో ఏడుగురు అక్కగార్లకు శుక్రవారం ఉదయం టీటీడీ రవాణా విభాగం ఆధ్వర్యంలో కార్తీకమాస పూజ ఘనంగా నిర్వహించారు. అక్కదేవతలకు ప్రతి సంవత్సరం కార్తీకమాసపూజ నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. టీటీడీ డ్రైవర్లు, స్థానికులు కలిసి ఘనంగా పూజలు నిర్వహించారు. టీటీడీ రవాణా విభాగం ఆధ్వర్యంలో అక్కగార్లకు సారె సమర్పించారు. కనుమ రోడ్డులో భక్తులు సురక్షితంగా ప్రయాణాలు సాగించేలా అనుగ్రహించాలని అక్కగార్లను ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ సీవీఎస్వో మురళీకృష్ణ, అన్న ప్రసాదం డిప్యూటీ ఈవో రాజేంద్ర, ట్రాన్స్ పోర్ట్ డీఎం లక్ష్మి ప్రసన్న పాల్గొన్నారు.





జనం కోసమే సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

ఎన్.లక్ష్మినారాయణ, రీజనల్ మేనేజర్, ఫోన్ నెం... 63011 07116, కె. సురేష్ బాబు, బ్రాంచ్ మేనేజర్, ఫోన్ నెం... 93463 18232

# సి. మల్లవరం పంచాయతీలో అవినీతి కంపు

- పంచాయతీ కార్యదర్శి... సర్పంచ్... కొళాయిల డబ్బును మింగేసారు...
- డిపిఓ వరకు పంపకాలు - ఎక్కడ వైసీపీ పాలనే జరుగుతుంది....

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** తిరుపతి రూరల్ మండలం సి.మల్లవరం గ్రామపంచాయతీలో అవినీతి కంపు కొడుతుంది. వైసీపీ పాలన రాష్ట్రములో ముగిసిపోయిన ఇక్కడ మాత్రం వైసిపి నాయకుల కనుసండుల్లోనే పాలన జరుగుతుంది. అధికారులంతా వైసీపీ నాయకులకు సలాం చేస్తూ అవినీతికి పాల్పడుతున్నారని తెలుగుదేశం పార్టీ నాయకులు ఆరోపిస్తున్నారు. ఓ దళితవాడలో కొళాయిల డబ్బు వసూలు చేసి పంచాయతీ కార్యదర్శి మింగేసారంటే ఎంత అవినీతి జరిగిందో తెలుస్తోంది. ఈ విషయంపై డిపిఓ కు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదంటే పంపకాలు అక్కడ వరకు వెళ్లాయా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. వివరాలు ఇలా ఉన్నాయి.

తిరుపతి జిల్లా తిరుపతి రూరల్ మండలంలో ఒక కోటి 40 లక్షల రూపాయలు అవినీతి జరిగినట్లుగా తెలుగుదేశం పార్టీ నాయకుల ఫిర్యాదు చేయడంతో డి ఎల్ పి ఓ విచారణ చేసి అవినీతి జరిగినట్లుగా జిల్లా కలెక్టర్కు నివేదిక సమర్పించారు. దీంతో అక్కడ సర్పంచ్ కు చెక్ పవర్ తొలగించి ఈవోపీఆర్డి కి చెక్ పవర్ అధికారాన్ని కల్పిస్తూ డిపిఓ ఆదేశాలు జారీ చేశారు. ఇంత అవినీతి జరిగిన సీమల్లవరం గ్రామపంచాయతీలో అవినీతికి అలవాటు పడిన పంచాయితీ అధికారులు అవినీతి చేస్తూనే ఉన్నారు. మల్లవరం హరిజనవాడలో కుళాయిల పన్నును వసూలు చేసిన పంచాయతీ అధికారులు అవినీతి



సొమ్మును తిలాగెంతుడు తలా పాపం అన్నట్లుగా పంచుకున్నారు. పంచాయతీ కార్యదర్శి, పంచాయతీలో పనిచేస్తున్న బిల్ కలెక్టర్ తో సహా, పంచాయతీ సర్పంచ్ లు పంచుకున్నట్లు పంచాయతీలో తీవ్రస్థాయిలో విమర్శలు వినబడుతున్నాయి . దీనిపై స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు ఎమ్మెల్యే పులివర్తి నానికి సమాచారం అందించారు. జిల్లా పంచాయతీ అధికారికి ఫిర్యాదు చేసిన స్పందన లేదు. అంటే పంచాయతీ జిల్లా అధికారులకు కూడా ఇందులో వాటాలు వెళ్లాయి అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇదే కాకుండా గ్రామపంచాయతీలో అవినీతిలకు పాల్పడినట్లు విమర్శలు వినబడుతున్నాయి. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన పంచాయతీ సర్పంచ్ భర్త ఇక్కడ అధికారులను చేతుల్లో పెట్టుకొని అవినీతికి చేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. పంచాయితీలో జరుగుతున్న అవినీతి పై పూర్తిస్థాయిలో విచారించాలని స్థానిక కూటమి నాయకులు డిమాండ్ చేస్తున్న అధికారులు



కాలయాపన చేస్తున్నారు. ఇకనైనా జిల్లా అధికారులు స్పందించి మల్లవరం జరుగుతున్న అవినీతిపై పూర్తిస్థాయిలో విచారం జరపాలని స్థానిక ప్రజలు నాయకులు డిమాండ్ చేస్తున్నారు. అవినీతి జరిగింది వాస్తవమే: టిడిపి ఇన్చార్జ్ మనోహర్ చౌదరి మల్లవరం గ్రామపంచాయతీలో అవినీతి జరుగుతుందని, పంచాయతీ కార్యదర్శి ఇతర అధికారులు వైసిపి నాయకుల మాటలు విని అవినీతి చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ సీమల్లవరం గ్రామపంచాయతీ టిడిపి ఇన్చార్జ్ మనోహర్ చౌదరి మీడియాకు తెలిపారు. దీనిపై ఎమ్మెల్యేకు తెలియజేశామని అదేవిధంగా జిల్లా అధికారులకు కూడా ఫిర్యాదు చేయడం జరిగిందని పేర్కొన్నారు. అవినీతిపై వెంటనే విచారం జరపాలని ఆయన డిమాండ్ చేశారు.

# ఘనంగా మెగా పేరెంట్స్ టీచర్ మీటింగ్

**కుప్పం, మేజర్ న్యూస్:** కుప్పం బాయ్స్ హై స్కూల్లో ఘనంగా మెగా పేరెంట్స్ టీచర్ మీటింగ్ ను శుక్రవారం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో బిజెపి ఇంచార్జ్, రెస్కో సంస్థ డైరెక్టర్ తులసీనాథ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, అలాగే వారి తల్లిదండ్రులు కలిసి ఈ సమావేశాన్ని విజయవంతంగా నిర్వహించారు.పాఠశాల స్థాయి అభివృద్ధి మరియు విద్యార్థుల సాంకేతిక, విద్యామూల్యాలపై చర్చలు చురుకుగా జరిగాయి. తులసీనాథ్ ఈ సమావేశంలో విద్యార్థుల భవిష్యత్తుపై తీవ్ర ఆసక్తి చూపిస్తూ, వారికంటే మంచి విద్యా వాతావరణాన్ని అందించేందుకు ప్రతి ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారు.పాఠశాల సిబ్బంది, తల్లిదండ్రులు సున్నితంగా విద్యాభ్యాసానికి సంబంధించిన అంశాలపై తనిఖీలు చేసి, సమన్వయం పెంచేందుకు ప్రతిజ్ఞ చేశారు. విద్యార్థుల సమస్యలు, తరగతి మార్గదర్శనం తదితర అంశాలపై విస్తృత చర్చ చోటుచేసుకుంది.ఈ కార్యక్రమం ద్వారా పాఠశాల విద్యా ప్రమాణాలను మెరుగుపరచడంతో పాటు, విద్యార్థుల విలువల పెంపకం, సామాజిక బాధ్యతలపై అవగాహన పెరగడంలో కీలక పాత్ర వహించారని భావించారు.





## తాగునీటీ బోర్‌ను ప్రారంభించిన ఎంపిపి

**బైరెడ్డిపల్లి, మేజర్‌న్యూస్:** బైరెడ్డిపల్లి గ్రామ సచివాలయం దగ్గర ఎంపీపీ నిధులతో వేసిన బోరుకు నూతన మోటార్ బిగించి పైపులు వదలడం జరిగింది.. ఈ కార్యక్రమానికి హాజరై బోర్ మోటర్ ను బైరెడ్డిపల్లి మండల ఎంపీపీ మొగసాల రెడ్డెప్ప ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మహేష్ సర్పంచ్ వెంకటేష్ ,వైసీపీ మండల కో కన్వీనర్ కార్తీక్ సచివాలయ సిబ్బంది మరియు పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.



## వయోవృద్ధుల పోషణ, డిజిటల్ మోసాల నియంత్రణకు చట్టాలు సవరించాలి : ఎంపీ గురుమూర్తి

– పార్లమెంట్‌లో రెండు కీలక ప్రైవేట్ మెంబర్ బిల్లులు ప్రవేశపెట్టిన ఎంపీ



**తిరుపతి రెవెన్యూ, మేజర్ న్యూస్:** ఎంపీ డాక్టర్ మద్దిల గురుమూర్తి శుక్రవారం పార్లమెంట్‌లో వయోవృద్ధుల గౌరవప్రద జీవనం, డిజిటల్ యుగంలో వినియోగదారుల రక్షణ కోసం రెండు కీలక ప్రైవేట్ మెంబర్ బిల్లులు ప్రవేశపెట్టారు. మారుతున్న సామాజిక, సాంకేతిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సూచనలతో బిల్లుల్లో పలు సవరణలు సూచించినట్లు ఎంపీ తెలిపారు. ఈ క్రమంలో మొదటగా తల్లిదండ్రులు, వయోవృద్ధుల సంరక్షణ సవరణ బిల్లు, 2025 ప్రవేశపెట్టారు. వయోవృద్ధుల భరణంపై ఉన్న గరిష్ఠ పరిమితిని తొలగించడం, పిల్లల ఆదాయం, వయోవృద్ధుల అవసరాల ఆధారంగా ట్రిబ్యునల్ భరణం నిర్ణయించే అవకాశం కల్పించడం, వృద్ధులను నిర్లక్ష్యం చేస్తే ఆరు నెలల జైలు లేదా లక్ష రూపాయల జరిమానా విధించడం వంటి నిబంధనలు ఇందులో ఉన్నట్లు ఎంపీ పేర్కొన్నారు. అనంతరం వినియోగదారుల రక్షణ సవరణ బిల్లు, 2025 ప్రవేశ పెట్టారు. ఆన్‌లైన్ మోసాలు, దుర్వినియోగాలు వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో, వినియోగదారులకు తెలియకుండా అదనపు ఛార్జీలు వసూలు చేయడం, ఏఐ అల్గారిథమ్‌లతో నిర్ణయాలను ప్రభావితం చేయడం, ధరలు పెంచడం వంటి చర్యలను అన్యాయ వాణిజ్య విధానాలుగా పరిగణించాలని ప్రతిపాదించారు. అలాగే ఆన్‌లైన్ సబ్‌స్క్రిప్షన్ల రద్దు ప్రక్రియను సులభతరం చేయాలని సూచించారు. ఈ సవరణలు వయోవృద్ధుల సంక్షేమం, డిజిటల్ వాణిజ్యంలో పారదర్శకతకు దోహదం చేస్తాయని ఎంపీ గురుమూర్తి పేర్కొన్నారు.

# పర్యావరణ పరిరక్షణపై అవగాహన

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** పద్మావతి మహిళా వర్సిటీ లోని ఇంగ్లీష్ విభాగం ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమా ప్రొఫెసర్ రమేష్ కోట్టి పర్యావరణ చర్చలను వలస భావజాలం నుండి విముక్తం చేయాల్సిన అవసరాన్ని విశదీకరించారు. పర్యావరణ సమస్యలు లింగము బంధ, సాంస్కృతిక, వలస అనంతర దృక్కోణాల ద్వారా విశ్లేషించినప్పుడు మాత్రమే సమగ్ర పరిష్కారాలు ఏకో ఫిమే నిస్టుపై సాధ్యమవుతాయన్నారు. ఈకోఫెమినిజం పర్యావరణ వైషమ్యాలపై కొత్త దృష్టికోణాన్ని అందిస్తుందని వివరించారు. ఇంగ్లీష్ విభాగాధిపతి ప్రొఫెసర్ వై.ఎస్.శారద ప్రొఫెసర్ వీనా నోబుల్ దాస్ సాహిత్య సేవలను స్మరించుకున్నారు. ఇలాంటి శాస్త్రోపన్యాసాలు ఆమె అకాల మరణానంతరం కూడా ఆమె విద్యా వారసత్వాన్ని కొనసాగిస్తున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎస్‌పిఎంవిపి ఆంగ్లశాఖ విశ్రాంత ఆచార్యులు అశోకరాణి, ప్రొఫెసర్లు హరిపద్మారాని నీరజ, నిర్మల, పరిశోధక, విద్యార్థులు, బోధనా సిబ్బంది పాల్గొన్నారు.



# ఐరాల ప్రభుత్వ వైద్య ఆరోగ్య శాఖ సిబ్బందికి అండగా మేముంటాం

- ఏ పి ఎన్ జి జి ఓ యూనియన్ నాయకులు భరోసా

**ఐరాల మేజర్‌న్యూస్:** ఐరాలలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న సిబందికి ఎలాంటి సమస్యలు వచ్చిన మేము అండగా ఉంటామని ఏపిఏపిపి ఎన్‌జిజిఓ యూనియన్ నాయకులు భరోసా ఇచ్చారు. ఐరాల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న సిబ్బందిని వైద్యాధికారి వేధింపులకు గురి చేస్తున్నారన్న ఫిర్యాదు శుక్రవారం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారికి చేరింది. ఈ విషయమై స్పందించిన, ఏపీప్రభుత్వ ఉద్యోగుల సంఘం, అసోసియేషన్, ప్రజా ఆరోగ్య ఉద్యోగుల సంఘం నాయకులు ఐరాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బందిని కలిశారు. ఈ సందర్భంగా సిబ్బంది వారి బాధలను వెళ్ళబుచ్చడం చూసి యూనియన్ నాయకులు అవాక్కయ్యారు. ఆశా కార్యకర్తలను రాత్రి వేళల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రందుయ్యటీ చేయాలని ఒకరు ఫిర్యాదు చేస్తే తమకు సెలవు కావాలని కోరుతే సంబంధం లేని వ్యక్తికి డబ్బులీ ఇచ్చి నీవు మంజూరు చేసుకోవాలని ఇంకొక రావేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి ఒక్కరికి ఏదో ఒక సమస్య పరిష్కారానికి మార్గం డబ్బులే ప్రధానం అన్నట్టు వైద్యాధికారి వ్యవహరిస్తున్నట్లు సిబ్బంది వారి గోడు వెలబుచ్చారు. మరోవైపు తాము చెప్పలేని పదజాలాన్ని వాడి వైద్యాధికారి తమను దూషిస్తున్నారని సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వారి గోడు విన్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు వి. శివయ్య, ఏపీ పబ్లిక్ హెల్త్ అండ్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు లక్ష్మీనారాయణ, ఏపీ ఎన్జీవోస్ జిల్లా సంయుక్త కార్యదర్శి మహేష్ కుమార్, చిత్తూరు తాలూకా అధ్యక్షులు భాను ప్రకాష్, ఏపీ గవర్నమెంట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా కోశాధికారి దేవకుమార్, బంగారుపాలెం, చిత్తూరు తాలూకా అధ్యక్షులు సురేంద్ర నాథరెడ్డి, మోహన్, ఏపీ పబ్లిక్ హెల్త్ అండ్ మెడికల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జోనల్ కార్యదర్శి శ్రీనివాసమూర్తి లు మాట్లాడుతూ సిబ్బందికి ఎలాంటి సమస్యలు ఎదురైన మీ పక్షాన నిలిచి పోరాడేందుకు నాయకులుగా సిద్ధంగా ఉన్నామని మీరు ఎవరి ప్రలోభాలకు భయపడాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. మీకు న్యాయం చేయాలనే ఉద్దేశంతోనే ఐరాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్దకి రావడం జరిగిందని వారు చెప్పారు. ఈ విషయమై జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారానికి ఫిర్యాదు చేసామని త్వరలో విచారణ చేపడతారని మీరు ఎలాంటి భయాందోళనకు గురికావాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. మీకు జరిగిన అన్యాయాలను కచ్చితంగా విచారణ సమయంలో విచారణ అధికారికి వినిపించాలని మీకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా మీ వెనుక మేమున్నామంటూ యూనియన్ నాయకులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఐరాల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రపంచ మట్టి దినోత్సవం



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** ప్రపంచ మట్టి దినోత్సవం సందర్భంగా ఎస్వీయూ ప్రాంగణంలో టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో వృక్షార్చన కార్యక్రమం నిర్వహించి మొక్కలను నాటారు. 2023 డిసెంబర్‌లో సైక్లోన్ మిచాంగ్ వల్ల కూలిపోయిన 100 ఏళ్ల వట వృక్షం స్థానంలో మర్రిచెట్టు, రాగిచెట్టు నాటి పర్యావరణ పరిరక్షణకు సంకల్పం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో టీఎన్ఎస్ఎఫ్ తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్, తెలుగు యువత నాయకులు రామ్మోహన్, యూనివర్సిటీ టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు బిశాటి వెంకటేష్ నాయుడు, కుసుమ స్వరాజ్, గంగాధర్, రాఘవేంద్ర, ఉపేంద్ర, నాయకులు పాల్గొన్నారు.

## వర్షాలకు దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించిన ఏఓ

**వాకాడు, మేజర్‌న్యూస్:** మండలంలోని కల్లూరు, కాశీపురం, వాకాడు గ్రామాల్లో భారీ వర్షాలకు దెబ్బతిన్న పంట పొలాలను శుక్రవారం వాకాడు మండలవ్యవసాయశాఖ అధికారిణి ఏ దీప పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ వరి పంట పొలాల్లో చేరిన వరద నీటిని పూర్తిగా బయటకు తీసివేసి, నారుమళ్ళలో విత్తనం చల్లిన రెండు, మూడు రోజులు వయసులో మూడు రోజులు కన్నా ఎక్కువ నీటిలో నానితే మొలక శాతం తగ్గుతుందన్నారు. వీలైనంత త్వరగా నీటిని బయటకు తీసివేయాలన్నారు. విత్తిన ఏడు రోజుల నుంచి 30 రోజులు మధ్యలో ఐదు రోజుల లోపు నీరు పూర్తిగా తీసివేసి ఐదు సెంట్ల నారుమడికి ఒక కిలో యూరియా, ఒక కులం పొటాష్ వేసుకోవాలని రైతులకు సలహాలు ఇచ్చారు.



## గుడిపాల ఎంపీపీపై అవిశ్వాసం

**గుడిపాల, మేజర్‌న్యూస్:** ఆర్డీఓముందు చేతులెత్తిన ఎనిమిది మంది ఎంపీటీసీలు గుడిపాలలో ఉద్రిక్తత నెలకొల్పిన అవిశ్వాస తీర్మానం నిర్ణయ దశకు చేరింది. గుడిపాల ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రవారం జరిగిన ప్రత్యేక సమావేశంలో, మండల పరిషత్ అధ్యక్షుడు పి.ప్రసాద్ రెడ్డి భవితవ్యంపై కీలక నిర్ణయం తీసుకోబడింది. ఆర్డీఓ శ్రీనివాసులు సమక్షంలో జరిగిన ఈ సమావేశంలో, హాజరైన ఎనిమిది మంది ఎంపీటీసీలు నేరుగా చేతులెత్తి అవిశ్వాస తీర్మానానికి మద్దతు తెలిపారు. సమావేశ మందిరంలో ఒక్క క్షణానికి నిశ్శబ్దం నెలకొన్నా, ఓటింగ్ ప్రారంభమైన వెంటనే పరిస్థితి ఉత్కంఠభరితంగా మారింది. భద్రత కోసం డీఎస్పీ సాయినాథ్ సారథ్యంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయగా, చిత్తూరు వెస్ట్ సీఐ, గుడిపాల ఎస్సై రామ్మోహన్‌తో పాటు యాదమరి, కాణిపాకం ఎస్సైలు భారీగా సిబ్బందితో మోహరించారు. మండలంలో మొత్తం 12ఎంపీటీ స్థానాలు ఉండగా, నంగ మంగళం, 189–కొత్తపల్లి, మరకాలకుప్పం, చీలాపల్లి ఈ నాలుగు ప్రాంతాల ఎంపీటీసీలు గైర్హాజరయ్యారు. ఎనిమిది మంది సభ్యులు ఏకగ్రీవంగా అవిశ్వాసానికి మద్దతు తెలపడం గుడిపాల రాజకీయాలలో కొత్తమలుపు తిరిగింది. దీంతో అవిశ్వాస తీర్మానం ఆమోదం తలిపామని ఆర్డీఓ పేర్కొన్నారు. నివేదికను జిల్లా అధికారులకు పంపుతామన్నారు.



## సిద్దేశ్వర స్వామి దేవస్థానానికి రూ.4.76 లక్షల ఆదాయం

**యర్రావారిపాలెం, మేజర్‌న్యూస్:** యర్రావారిపాలెం మండలంలో వెలసిన తలకోన సిద్దేశ్వర స్వామి దేవస్థానానికి బహిరంగ వేలం ద్వారా రూ.4.76లక్షలు ఆదాయం వచ్చినట్లు పాలక మండలి చైర్మెన్ జె.సోమనాథ్ రెడ్డి తెలిపారు. శుక్రవారం తలకోనలో పూజా సామాగ్రి విక్రయానికి ఆలయ కార్యనిర్వహణాధికారి సి.రవీంద్ర రాజు ఆధ్వర్యంలో బహిరంగ వేలం ను నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పూజా సామాగ్రి కొబ్బరికాయలు విక్రయించేందుకు ఏడాదికిగాను రూ.4.30లక్షలు వేలం పాడినట్లు తెలిపారు. అలాగే కొబ్బరి చిప్పలు సేకరించే హక్కుకు రూ.38 వేలు వచ్చిందన్నారు. పాదరక్షలు భద్రపరుచు హక్కుకు రూ.8వేలు ఆదాయం వచ్చిందన్నారు. ఈ ఆదాయాన్ని ఆలయ అభివృద్ధికి వినియోగించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు జి.రాజన్న, సిరివేలు రమేష్, ఎం. శశికళ, జి. రాజేశ్వరి, ఎం. ఇందిరా, చెంగమ్మ, శోభా, కె.చలపతి, ఎం. ఈశ్వరయ్య, ఎక్స్ అఫిషియో సత్యప్రసాద్ శర్మ, ఆలయ ముఖ్య అర్చకులు ఎ.శివ ప్రసన్నశర్మ పాల్గొన్నారు.



## ట్రాన్స్ఫార్మర్ వర్క్ షాప్ కేంద్రాన్ని పరిశీలిన

**కుప్పం, మేజర్‌న్యూస్:** రెస్కోలో ప్రత్యేకంగా ట్రాన్స్ఫార్మర్ వర్క్ షాప్ కేంద్రాన్ని బిజెపి ఇంచార్జ్, రెస్కో డైరెక్టర్ తులసినాథ్ శుక్రవారం పరిశీలించారు. ఈ కేంద్రం సదుపాయాలు, నిర్వహణ స్థితిని సమగ్రంగా పరిశీలించిన అనంతరం, కేంద్రం పనితీరు ప్రజాసేవ ఆలోచనల ప్రకారం జరుగుతోందని, ఇన్ఫ్రాస్ట్రక్చర్ మెరుగుదలపై సముచిత చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక అధికారులు, టెక్నీషియన్స్ కూడా పాల్గొన్నారు. తులసి నాథ్ ఈ ట్రాన్స్ఫార్మర్ కేంద్రం ద్వారా ప్రాంతీయ విద్యుత్ పంపిణీ వ్యవస్థ మరింత సుస్థిరంగా, నాణ్యంగా ఉండేందుకు చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు.



## పాఠశాల అభివృద్ధిలో తల్లిదండ్రుల పాత్ర కీలకం

### విద్యార్థులకు ఉన్నతమైన విద్యా బోధన చేయాలి
### జిల్లా విద్యాశాఖ అధికారి కెవిఎన్ కుమార్



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** పాఠశాల అభివృద్ధిలో తల్లిదండ్రుల పాత్ర కీలకమని, అదేవిధంగా విద్యార్థులకు ఉపాధ్యాయులు ఉన్నతమైన విద్యాబోధన చేసి సమాజంలో విద్యార్థులను ఉన్నత స్థానాలకు ఎదిగే విధంగా బోధించాలని జిల్లా విద్యాశాఖ అధికారి కేవీఎన్ కుమార్ కోరారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాల ప్రకారం ఎంతో ప్రతిష్టాత్మకంగా "బడి పిలుపు వికసిత్ ఆంధ్రకి మలుపు" నినాదంతో నిర్వహిస్తున్న జిల్లాస్థాయి "మెగా తల్లిదండ్రుల, ఉపాధ్యాయులు ఆత్మీయ సమ్మేళనం 3.0" కార్యక్రమం చంద్రగిరి శ్రీ పద్మావతి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి కెవిఎన్ కుమార్ ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించడం జరిగినది. అనేక రకాల గ్రంథాలయ పుస్తక ప్రదర్శనలు , విజ్ఞాన శాస్త్ర నమూనాలను అదేవిధంగా వృత్తి విద్య విద్యార్థులు తయారు చేసినటువంటి నమూనాలను, వస్తువులను విద్యార్థులకు అందుబాటులో ఉంచడం జరిగినది. బాలికలు ఆత్మరక్షణ విద్యలో భాగమైన "కరాటే విన్యాసాలు" అందర్నీ ఆకట్టుకున్నాయి. పాఠశాలలో నిర్వహించిన వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు మరియు ప్రదర్శనలు ద్వారా "మెగా పిటిఎం 3.0" కార్యక్రమం సంబరాలు అంబరాన్ని అంటాయి. ఈ సందర్భంగా డీఈవో గారు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధిలో విద్యార్థుల యొక్క తల్లిదండ్రుల పాత్ర ఎంతో అవసరమని తెలిపారు, పాఠశాల ఉన్నతికి సమాజంను భాగస్వామ్యం చేస్తూ ఇప్పటి ప్రభుత్వ కార్యకలాపాలు ఎన్నో జరుగుతున్నాయని తెలియజేశారు. తిరుపతి జిల్లా సమగ్ర శిక్ష పథక సంచాలకులు గౌరీ శంకర్ మాట్లాడుతూ , పాఠశాలకు అవసరమగు మౌలిక సదుపాయాలు కల్పనలో తమ వంతు ప్రయత్నం చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ తమ పిల్లలను ఈ పాఠశాలలో చదివిస్తున్నందుకు గర్వపడుతున్నామని అలాగే విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్న ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుల కృషి అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి మండల విద్యాశాఖ అధికారులు ఎస్. లలిత కుమారి , కే .భాస్కర్ బాబు , పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరమణారెడ్డి ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులు, దాతలు, ప్రజాప్రతినిధులు , విద్యార్థులు పాల్గొన్నారు.

## ఐరాల ప్రభుత్వ వైద్య ఆరోగ్య శాఖసిబ్బందికి అండగా మేముంటాం

### ఏపిఎన్‌జిజిఓ యూనియన్ నాయకులు భరోసా

**ఐరాల (మేజర్‌న్యూస్):** మండల కేంద్ర మైన ఐరాలలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న సిబందికి ఎలాంటి సమస్యలు వచ్చిన మేము అండగా ఉంటామని ఏపిఏపిపి ఎన్‌జి జి ఓ యూనియన్ నాయకులు భరోసా ఇచ్చారు. ఐరాల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న సిబ్బందిని వైద్యాధికారి వేధింపులకు గురి చేస్తున్నారన్న ఫిర్యాదు శుక్రవారం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారికి చేరింది. ఈ విషయమై స్పందించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగులసంఘం, అసోసియేషన్, ప్రజాఆరోగ్య ఉద్యోగుల సంఘం నాయకులు శనివారం ఐరాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బందిని కలిశారు. సిబ్బంది వారి బాధలను వెళ్ళబుచ్చడం చూసి యూనియన్ నాయకులు అవాక్కయ్యారు. ఆశా కార్యకర్తలను రాత్రి వేళల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రండ్యూటీ చేయాలని ఒకరు ఫిర్యాదు చేస్తే తమకు సెలవు కావాలని కోరుతే సంబంధంలేని వ్యక్తికి డబ్బులీ ఇచ్చి నీవు మంజూరు చేసుకోవాలని ఇంకొక రావేదన వ్యక్తం చేస్తున్నారు. వారి గోడు విన్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు వి. శివయ్య, ఏపీ పబ్లిక్ హెల్త్ అండ్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు లక్ష్మీనారాయణ, ఏపీ ఎన్జీవోస్ జిల్లా సంయుక్త కార్యదర్శి మహేష్ కుమార్, చిత్తూరు తాలూకా అధ్యక్షులు భాను ప్రకాష్, ఏపీ గవర్నమెంట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా కోశాధికారి దేవకుమార్, బంగారుపాలెం, చిత్తూరు తాలూకా అధ్యక్షులు సురేంద్ర నాథరెడ్డి, మోహన్, ఏపీ పబ్లిక్ హెల్త్ అండ్ మెడికల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జోనల్ కార్యదర్శి శ్రీనివాసమూర్తిలు మాట్లాడుతూ సిబ్బందికి ఎలాంటి సమస్యలు ఎదురైన మీ పక్షాన నిలిచి పోరాడేందుకు నాయకులుగా సిద్ధంగా ఉన్నామని మీరు ఎవరి ప్రలోభాలకు భయపడాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. ఈ విషయమై జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారానికి ఫిర్యాదు చేసామని త్వరలో విచారణ చేపడతారని మీరు ఎలాంటి భయాందోళనకు గురికావాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. మీకు జరిగిన అన్యాయాలను కచ్చితంగా విచారణ సమయంలో విచారణ అధికారికి వినిపించాలని మీకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా మీ వెనుక మేమున్నామంటూ యూనియన్ నాయకులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఐరాల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తి ట్రైబల్ బాలికలు కళాశాలలో ఆత్మీయ సమావేశం




**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం యొక్క ఆదేశాలతో శ్రీకాళహస్తి ట్రైబల్ బాలికల సంక్షేమ పాఠశాల, కళాశాలలో ప్రిన్సిపల్ లలిత ఆధ్వర్యంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మధ్య ఆత్మీయ సమావేశం 3.0 కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు అడ్వకేట్ హ్యూమన్ రైట్స్ స్టేట్ ప్రెసిడెంట్ అయిన రవికుమార్, శ్రీకాళహస్తి టూ టౌన్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ హరిత పాల్గొన్నారు. ముందుగా ప్రిన్సిపల్, సిబ్బంది ప్రత్యేక ఆహ్వానితులను పుష్పగుచ్చాలతో ఘనంగా ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం విద్యార్థుల తల్లి దండ్రులకి, ఉపాధ్యాయులకి ఆత్మీయ సంబంధం కొనసాగించాలనే మంచి ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. అదేవిధంగా ప్రిన్సిపల్ తల్లిదండ్రులకు హామీ ఇస్తూ 100 శాతం ఉత్తీర్ణత కల్పిస్తామని భరోసా కల్పించారు. అదేవిధంగా ప్రత్యేక ఆహ్వానితులు హైకోర్టు అడ్వకేట్ రవికుమార్ మాట్లాడుతూ తల్లిదండ్రులు మీ మీద పెట్టుకున్న కలలను వమ్ము చేయకూడదని, అదేవిధంగా చదువు యొక్క ప్రాముఖ్యత గురించి తెలియజేస్తూ ఒక పేద కుటుంబాన్ని పేదరికం నుంచి బయట పడేయాలంటే చదువు ఒక్కటే మార్గమని, తల వంచి ప్రేమతో చదువు.. అదే నిన్ను సమాజంలో తలెత్తుకునేలా చేస్తుందని విద్యార్థులకు స్ఫూర్తిదాయకమైన మాటలు మాట్లాడారు. అదేవిధంగా మరొక ప్రత్యేక ఆహ్వానితులైన శ్రీకాళహస్తి టూ టౌన్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ హరిత మాట్లాడుతూ మహిళలు సమాజంలో రాణించాలంటే చదువు చాలా అవసరమని, తల్లితండ్రుల రెక్కల కష్టాలను కలలో కూడ మర్చిపోవద్దని విద్యార్తినులకు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ చైర్మన్ సుమలత మరియు విద్యార్థునిల తల్లి తండ్రులు, అధ్యాపక, అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

# భవిష్యత్‌పై విద్యార్థులు కలలుగనండి : సొసైటీ అధ్యక్షులు డాక్టర్ దార అంకయ్య

**ఓజిలి, మేజర్‌న్యూస్:** పిల్లల భవిష్యత్ తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల చేతిలోనే ఉందని సొసైటీ అధ్యక్షులు డాక్టర్ దార అంకయ్య పేర్కొన్నారు. నిరంతరం నేర్చుకోవడం ద్వారానే ఉన్నత శిఖరాలు అధిరోహించ గలమని, విద్యార్థులు ఎప్పటికప్పుడు సాంకేతికతను అందిపుచ్చుకుని కొత్త విషయాలు నేర్చుకోవడంపై దృష్టి పెట్టాలని పిలుపునిచ్చారు. శుక్రవారం ఓజిలి మండలం లోని కురుగొండ గ్రామంలో జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో మెగా పేరెంట్స్- టీచర్స్ డే 3.0 సందర్భంగా ప్రధానోపాధ్యాయులు తీపలపూడి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సొసైటీ అధ్యక్షులు డాక్టర్ దార అంకయ్య పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించి వారికి వడ్డించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుపైనే దృష్టి పెట్టాలని



ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు కష్టపడి చదువుకొని ఉన్నతస్థాయికి చేరుకోవాలని. బాగా చదువుకుంటే సంపదను సృష్టించవచ్చు.తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల తో కలిపి సమావేశాలు నిర్వహించడం దేశంలోనే తొలిసారి ఇదేనని. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సారధ్యంలో గొప్ప కార్యక్రమాన్ని చేపట్టడం సంతోషంగా ఉందని తెలియజేశారు. విద్యార్థుల్లోని ప్రతిభను వెలికి తీసేందుకు ఉపాధ్యాయులు పడుతున్న తపనను అభినందించారు. విద్యార్థులు కూడా చదువులో ఆసక్తిని పెంచుకోవాలని, నూతన ప్రయోగాలకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఈ సమావేశాలకు తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొనడం సంతోషకరంగా ఉందన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రభుత్వం సమన్వయంతో విద్యా వ్యవస్థలో పెనుమార్పులకు నాంది పలకడం శుభ పరిణామం అని ఆనందం వ్యక్తం చేశారు.అందరం కలిసి పనిచేస్తే అద్భుత లక్ష్యాలు సాధించవచ్చు అని చెప్పారు.మనిషి పుట్టిన నాటినుండి చనిపోయే వరకు కొత్త విషయాలు తెలుసుకుంటూనే ఉండాలని, చిన్నప్పుడు విద్యను నేర్పించిన గురువులను ఎప్పుడూ మర్చిపోకూడదని పిల్లలకు సూచించారు. తాను ఇప్పటికీ చిన్నప్పుడు విద్య నేర్పించిన గురువులను గుర్తు చేసుకుంటూ ఉంటానని, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దాల్సిన బాధ్యత తల్లిదండ్రులు, ఉపాధ్యాయులపైనే ఉందన్నారు.తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు నిరంతరం పిల్లలను గమనిస్తూ ఉండాలి. తల్లిదండ్రులు పిల్లల చదువును పర్యవేక్షించాలి. మీ పనుల్లో మీరు ఉండి పిల్లల చదువును నిర్లక్ష్యం చేయొద్దు. పిల్లలు సెల్‌ఫోన్లకు బానిసలు కాకుండా జాగ్రత్తగా ఉండాలి. పిల్లలు స్మార్ట్ ఫోన్‌లకు బానిసలు కాకుండా తల్లిదండ్రులే చూసుకోవాలి. అలాగే సైబర్ నేరాలుపట్ల అప్రమత్తంగా ఉండాలి. తెలియని వ్యక్తులకు సెల్‌ఫోన్లలో సందేశాలు పంపడం, ఫోన్లలో అశ్లీల దృశ్యాలు చూడడం ద్వారా యువత జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. సాంకేతికతను ఉపయోగించుకొని అభివృద్ధి చెందాలి' అని డాక్టర్ దార అంకయ్య విద్యార్థిని విద్యార్థులకు , తల్లిదండ్రులకు మార్గనిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మి, ప్రధానోపాధ్యాయులు తీపలపూడి వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు విజయలక్ష్మి, మస్తానయ్య, మునిరాజ,గుల్షన్, పుల్లమ్మ,బషీర్, క్రిష్ణకిషోర్, నరేంద్ర,, విద్యా కమిటీ చైర్మన్ కరీముల్లా, రిచా ఆర్గనైజేషన్ కమ్యూనిటీ మొబిలైజర్ జి కోటేశ్వరరావు, కంప్యూటర్ అకాడమిక్ ఇన్స్ట్రక్టర్ జె శివ పాల్గొన్నారు.

## ఆర్.టి.ఐ యాక్ట్ పైన అందరూ అవగాహన పెంచుకోవాలి

**వి.కోట మేజర్ న్యూస్:** ప్రజలు సమాచార చట్టంపై అవగాహన పెంచుకోవాలని తాసిల్దార్ ఉదయ్ సంతోష్ తెలిపారు. సమాచార హక్కు చట్టం అమల్లోకి వచ్చి 20 ఏళ్లు పూర్తయిన సందర్భంగా సహచట్టంపై రాష్ట్రవ్యాప్తంగా అధికార యంత్రాంగానికి,ప్రజలకు అవగాహన కల్పించాలన్న ప్రభుత్వ ఆదేశంతో వి.కోట తాసిల్దార్ ఆధ్వర్యంలో స్త్రీ శక్తి



భవనం లోమండల స్థాయి అధికారులకు , ప్రజలకు సమాచార హక్కు చట్టం 2005 పైన అవగాహన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. సమాచార హక్కు చట్టం ప్రజలకు వజ్రాయుధం లాంటిదని ప్రజలు అవగాహన పెంచుకోవాలని తాసిల్దార్ ఉదయ్ సంతోష్ తెలిపారు.జవాబుదారీతనం, పారదర్శకతకు పెద్దపీట వేస్తూ తీసుకొచ్చిన సమాచార హక్కు చట్టాన్ని ప్రతి పౌరుడు తెలుసుకోవాలన్నారు.సహ చట్ట పరిరక్షణ సమితి అధ్యక్షులు గిరిబాబు సహ చట్టాన్ని వినియోగించుకునే విధానం సహ చట్టం పట్ల ప్రజలు తెలుసుకోవాల్సిన మెలకువలు, అధికారులు వ్యవహరించాల్సిన తీరు దరఖాస్తు చేయు విధానం, సమాచారం తీసుకోవడంలో అనుసరించాల్సిన ప్రక్రియను సవివరంగా వివరించారు.సమాచార హక్కు చట్టాన్ని ప్రతి పౌరుడు వినియోగించుకుంటే అవినీతి రహిత సమాజ నిర్మాణం నిర్మితమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్ఐ మోహన్ రెడ్డి,ఎంఈఓ చంద్రశేఖర్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ అజయ్,మండల అధికారులు స్వచ్ఛంద సేవ సంస్థ ప్రతినిధులు రమేష్ బాబు, శివరాం, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## చెరువు కట్టను పరశీలించిన తహసీల్దార్

**పెళ్లకూరు మేజర్‌న్యూస్:** గత వారం రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలోని చెంబేడు చెరువు పూర్తిగ దెబ్బతిన్న నేపథ్యంలో తహసీల్దార్ సిహెచ్ హరికృష్ణ చెరువు కట్టను పరశీలించారు. చేరువులో నీటి ప్రవాహం ఎక్కువున్న తరుణంలో చెరువు కట్ట దెబ్బ తినకుండా స్థానిక నాయకులతో కలిసి ముందస్తు చర్యలు చేపట్టారు. చెరువుకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా సంబంధిత అధికారుల పర్యవేక్షణ నిరంతరం ఉంటుందన్నారు.మండలంలో ఎలాంటి ప్రాణ నష్టం,ఆస్తి నష్టం జరుగకుండా తగు చర్యలు తీసుకోవాలని మండల అధికారులకు సూచించారు.ఆయన వెంట స్థానిక గ్రామ రెవిన్యూ అధికారి సుధాకర్,గ్రామస్తులు చింతం మల్లికార్జున రెడ్డి,మునీంద్ర ఉన్నారు.



## నరేష్ కుటుంబాన్ని మణి నాయుడు పరామర్శ

**బిఎన్ కండ్రిగ మేజర్‌న్యూస్:** బి.ఎన్ కండ్రిగ మండలం కారణి గ్రామానికి చెందిన వేణు, నరేష్ ఇద్దరూ కారు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరం. ఈ సంఘటన స్థానిక ప్రజలను భయభ్రాంతులకు గురిచేసింది.మరణించిన కుటుంబాన్ని పరామర్శించేందుకు సత్యవేడు వైస్సార్సీపీ ఇన్‌చార్జ్ నూకతోటి రాజేష్ ,మండల అధ్యక్షుడు కె. మణినాయుడు మరియు పార్టీ నాయకులు కుటుంబ సభ్యులను కలిసారు.వారికి ధైర్యం చెప్పి ఈ దుర్ఘటన పట్ల సత్యవేడు వైస్సార్సీపీ నాయకత్వం తమ ప్రగాఢ సంతాపాన్ని తెలుపుతూ, కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.



## అందరికీు-ఆరాధ్యుడే... ఎస్సీ ఎస్టీల అభివృద్ధికి తొలి ప్రాధాన్యం

**సమస్యలను పరిష్కరించడంలో జాప్యం**
**మండల పరిషత్ అధ్యక్షులు యువరాజ్**

**వి.కోట మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లా వి.కోట మండలంలో ఎస్సీ ఎస్టీ మానెటరీ కమిటీ సమావేశం శుక్రవారం జరిగింది.మండల పరిషత్ అధ్యక్షులు యువరాజ్ ఆధ్వర్యంలో స్త్రీ శక్తి భవనంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. సమావేశంలో సభ్యులు సమస్యలను తెలియజేస్తే ఆ సమస్యలను పట్టించుకోకుండా అధికారులు దళితుల పట్ల చిన్న చూపు చూస్తున్నారని సభ్యులు మండిపడ్డారు.ఎస్సి,ఎస్టిలు ఎదుర్కొంటున్న సమస్యలను మానిటరీ కమిటీ సభ్యులు సభ దృష్టికి తీసుకొచ్చారు..ఎస్సీ ఎస్టీల కాలనీల్లో ప్రాథమిక సౌకర్యాలు కల్పించాలని, స్మశానాలకు భూములు కేటాయించాలని కోరారు. పరిషత్ అధ్యక్షులు మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టిందన్నారు.అన్ని పథకాల అమలులో ఆవర్గాలకు మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులకు సూచించారు... మండల స్థాయి అధికారులు హాజరు కాకపోవడంతో యస్.ఎస్టీ మొదటి రింగ్ అధికారులు మండిపడ్డారు..ఎస్సీ ఎస్టీల గ్రామాల్లో స్మశానాలకు భూములను గుర్తించాలని తహసీల్దారుకు సూచించారు.ఎస్సీ ఎస్టీల అభివృద్ధే సమాజ అభివృద్ధని పునరుద్ఘాటించారు. ప్రభుత్వం ఆవర్గాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేందుకు చేయూతనిస్తోందని తెలిపారు. 18 పంచాయితీల కార్యకర్తలు హాజరు కాకపోవడంతో సభ్యులు యం.పి.డి ఓ సభ్యులు నిలిపిశారు. అదేవిధంగా బ్యాంకారులు ఎస్సీ ఎస్టీ మౌంటరింగ్ సమావేశానికి హాజరు కాకపోవడంతో మండల తాసిల్దార్ నోటీసులు ఇస్తామని సభ్యులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వి.కోట సింగల్ విండో అధ్యక్షుడు నారాయణస్వామి ,ఇరిగేషన్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్గజేంద్ర, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, సోమశేఖర్ రఘు,ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు. భారతీయ అంబేద్కర్ సేన రాష్ట్ర అధ్యక్షుడు గణపతి,శివరాం,దొరస్వామి,విశ్వనాథ్, తాసిల్దార్, మండల అభివృద్ధి అధికారి,మండల అధికారులు పాల్గొన్నారు.



## కారు ఢీకొని వ్యక్తి దుర్మరణం

**చంద్రగిరి మేజర్‌న్యూస్:** తిరుపతి మదనపల్లి జాతీయ రహదారి చంద్రగిరి మండలం ఏ రంగంపేట సమీపంలో గురువారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో కార్యం ఢీకొని వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందిన ఘటన చోటు చేసుకునేది వివరాలు ఇలా ఉన్నాయి. తిరుపతి జిల్లా చంద్రగిరి పట్టణంలోని చెందిన సురేష్ (36)అనే యువకుడు రంగంపేట దగ్గర రోడ్డు దాటు తున్న తరుణంలో తిరుపతి వైపు వస్తున్న కారు అతివేగంగా వచ్చి ఆ వ్యక్తిని ఢీకొనండి. ఈ ప్రమాదంలో ఆ యువకుడికి తీవ్ర గాయాలు అక్కడికక్కడే మృతి చెందారు. విషయం తెలుసు కున్న చంద్రగిరి పోలీసులు సంఘటన స్థలం చేరుకుని మృత దేహాన్ని శవ పరీక్షలు నిమిత్తం శ్రీ వెంకటేశ్వర మెడికల్ కళాశా లకు తరలించారు. చంద్రగిరి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వద్దు

**వినతులు స్వీకరించిన కలెక్టర్ సుమిత్ కుమార్ ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్**

**చిత్తూరు ప్రతినిధి మేజర్‌న్యూస్:** ప్రజాసమస్యల పరిష్కారంలో



ఎలాంటి నిర్లక్ష్యం వద్దని కలెక్టర్ సుమిత్ కుమార్, ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ స్పష్టం చేశారు. శుక్రవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా చిత్తూరు రూరల్ మండలం తుమ్మిందపాళ్యం గ్రామంలో ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఎమ్మెల్యే, కలెక్టర్ ప్రజల నుంచి వినతులు స్వీకరించి, వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పలు సమస్యలకు సంబంధించి అక్కడికక్కడే సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. భూ సంబంధిత సమస్యలను వేగంగా పరిష్కరించాలని, ఆర్థికేతర అంశాలకు సంబంధించిన వినతులను రెండు, మూడు రోజుల్లో పరిష్కరించాలన్నారు. పీజీఆర్ఎస్ కార్యక్రమంలో మొత్తం 54 వినతులు అందాయి. కార్యక్రమంలో తహశీల్దార్ కళ్యాణి, ఎంపీడీవో శ్రీనివాసులు, మండల తెదేపా అధ్యక్షుడు రఘు, ప్రధాన కార్యదర్శి శ్యామ్, నాయకులు జయచంద్ర నాయుడు, మోహన్ రాజ్, మేసక్, వెంకటేష్ యాదవ్, గిరి, పార్టీ నాయకులు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.